జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | ఆదివారం 15 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 52 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జులు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528




## కాంగ్రెస్ విదేశీ శక్తుల కీలుబొమ్మ

- ప్రధాని నరేంద్ర మోదీ
- 'ప్రస్తుతం ప్రపంచమంతటా యుద్ధ వాతావరణం నెలకొంది
- ఇటువంటి క్లిష్ట సమయంలో దేశ ప్రజలపై ఆ ప్రభావం పడకుండా తమ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది
- అయితే బాధ్యతాయుతమైన రాజకీయ పక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్.. దేశంలో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది

# రాష్ట్రాభివృద్ధిలో రైతులది కీలక పాత్ర

- అన్నదాతలతో చంద్రబాబు మాటామంతీ
- ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేస్తామన్న సీఎం చంద్రబాబు
- యుద్ధం వల్ల కోడిగుడ్లు, సీమ అరటి ఉత్పత్తుల ఎగుమతులు ఆగిపోయాయన్న ముఖ్యమంత్రి



**అమరావతి**

కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్థానిక రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. టమాటా, వంకాయ పంటలను సాగు చేస్తున్న తోట వడ్డీకాసులు కుటుంబంతో మాటామంతీ సాగించారు. వారితో పాటు టమాటా పంట వద్దకు వెళ్లి పంటను పరిశీలించారు. డ్రిప్?తో సాగు చేస్తూ మొక్క దశలో ఉన్న వంగ తోటను చూశారు. రెండెకరాల్లో తాను వంగ పంట సాగు చేపట్టినట్టు రైతు వడ్డీకాసులు సీఎంకు తెలిపారు. పంటకు అయ్యే పెట్టుబడి, వచ్చే దిగుబడి గురించి రైతు దంపతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తుళిమిల్లి లక్ష్మణ రావు అనే యువ రైతు వద్దకు వెళ్లారు. పంటల్లో డ్రోన్ వినియోగిస్తున్న తుల్లిమిల్లి లక్ష్మణరావు అనే యువ రైతుతో మాట్లాడారు. డ్రోన్ వినియోగం, సమయం, శ్రమ, ఆర్థిక ఆదా, కలిగే ప్రయోజనాల గురించి అడిగి తెలుసుకున్నారు. - మిగతా3లో




## దేశంలోనే మొదటి సారిగా ఏపీలో బీసీల రక్షణ చట్టం

- వెనుకబడిన వర్గాల ధన, మాన, ప్రాణ రక్షణకు ప్రాధాన్యం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- చట్టం రూపకల్పనపై మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రతో మంత్రి సవిత సమావేశం

**అమరావతి**

దేశంలోనే మొట్ట మొదటి సారిగా బీసీ చట్టం ఆంధ్రప్రదేశ్‌లో అమలు కానుంది. 138 వెనుబడిన తరగతుల కులాల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించేలా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నామని, త్వరలోనే ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. బీసీలను కులం పేరుతో గాని, వత్తి పేరుతో గాని దూషించినా, సాంఘిక బహిష్కరణలకు పాల్పడినా గాని చట్ట ప్రకారం కఠిన చర్యలు - మిగతా3లో



## పంజాబ్ ప్రభుత్వం కేజ్రీవాల్‌కు ఏటిఏంలా మారిపోయింది

- భగవంత్ మాన్ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు
- పంజాబ్ అప్పులు, మాదకద్రవ్యాలు, మత మార్పిడులు, అవినీతికి నిలయంగా మారిందంటూ ఘాటు వ్యాఖ్యలు
- "ఈ ప్రభుత్వంలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా ఉంది
- 2026లో ముగ్గురు గ్రామ సర్పంచులు హత్యకు గురయ్యారు

## లూజ్‌గా పెట్రోల్ అమ్మొద్దు..

- బంకులకు కేంద్రం వార్నింగ్
- దేశవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయి
- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- దేశంలోని అన్ని రిటైల్ అవుట్‌లెట్లు, డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ




## ఎల్పీజీ సరఫరాలో ఇబ్బందులు లేవు

- బుకింగ్ చేసుకున్న అందరికీ గ్యాస్ వస్తుంది: కేంద్రం
- సిలిండర్ల బ్లాక్‌మార్కెట్ అరికట్టాలని రాష్ట్రాలను కోరాం
- వాణిజ్య సిలిండర్ల విషయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం
- కేంద్రప్రభుత్వం వివరణ



# అప్పులపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోంది

- మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి
- కూటమి ప్రభుత్వం రూ.3.27 లక్షల కోట్ల అప్పులు చేసింది
- రాష్ట్ర అప్పులపై కూటమి ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోంది
- 'ఆర్‌బీఐ నుంచి తెచ్చింది అప్పుకాదా
- తాత్కాలికంగా చేసిన అప్పు తిరిగి కట్టాల్సిన పనిలేదా?




**హైదరాబాద్**

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం అరకొరగా పథకాలు అమలు చేసి అన్నీ ఇచ్చేశామని గొప్పలు చెప్పుకుంటోందని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం రూ.3.27 లక్షల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు. రాష్ట్ర అప్పులపై కూటమి ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని అన్నారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఆర్‌బీఐ నుంచి తెచ్చింది అప్పుకాదా తాత్కాలికంగా చేసిన అప్పు తిరిగి కట్టాల్సిన పనిలేదా? రాజధాని అమరావతి కోసం రూ.47,837 కోట్ల అప్పు చేశారు. కార్పొరేషన్ల పేరుతో వేల కోట్ల రూపాయల అప??పులు చేసింది వాస్తవం కాదా? ఏ రంగాన్నీ - మిగతా3లో

## భారత నౌకలకు హోర్ముజ్ జలసంధి మీదుగా వెళ్లేందుకు అనుమతి

- హోర్ముజ్ జలసంధి ద్వారా భారత నౌకలకు సురక్షిత మార్గం కల్పిస్తామన్న ఇరాన్
- ఈ విషయాన్ని ధ్రువీకరించి భారత్‌లోని ఇరాన్ రాయబారి
- 'భారత ప్రభుత్వానికి సహకారం అందిస్తాం' : ఇరాన్ రాయబారి





## ఎన్‌డీఏ కూటమితో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదు

- ఎన్‌డీఏతో పొత్తుపై స్పష్టత ఇచ్చిన టీవీకే
- కూటమితో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదన్న స్పష్టం
- పొత్తుపై జరుగుతున్న చర్చంతా ఊహాగానాలేనంటూ కొట్టిపారేసిన పార్టీ

# గ్యాస్‌పై ఆందోళన వద్దు




- కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు
- మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వెల్లడి
- రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలి
- గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా, నౌకల రవాణాకు ఆటంకం వల్ల సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమయ్యాయి

**అమరావతి**

రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బందం (జీవోఎం) నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో - మిగతా3లో

# పంజాబ్ ప్రభుత్వం కేజ్రీవాల్‌కు ఏటిఏంలా మారిపోయింది

పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. భగవంత్ మాన్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ఆ పార్టీ అగ్రనేత అరవింద్ కేజ్రీవాల్‌కు ఒక ఏటిఏంలా మారిపోయిందని షా ఆరోపించారు. అప్పులు, డ్రగ్స్, అక్రమ మత మార్పిడులు, అవినీతి, గ్యాంగ్‌స్టర్ల అరాచకాలతో పంజాబ్ నాశనమైందన్నారు. మాదకద్రవ్యాల సమస్య నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయగలిగే శక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీకి మాత్రమే ఉందన్నారు. శనివారం పంజాబ్‌లోని మోగా జిల్లా, కిల్లి చాహ్లన్ గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొని మాట్లాడారు. పంజాబ్ ప్రజలు గతంలో కాంగ్రెస్ పార్టీకి, శిరోమణి అకాలీదళ్, ఆమ్ ఆద్మీ పార్టీకి అవకాశాలు ఇచ్చారని షా గుర్తు చేశారు. 2027లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మాదకద్రవ్యాల వ్యాపారాన్ని సమూలంగా నిర్మూలిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



"ఈ ప్రభుత్వంలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా ఉంది. 2026లో ముగ్గురు గ్రామ సర్పంచులు హత్యకు గురయ్యారు. గ్యాంగ్‌స్టర్లు ప్రజల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా, రాష్ట్రం పూర్తిగా మాదకద్రవ్యాల ముప్పుతో సతమతమౌతోంది. రైతులు కూడా ఎన్నో విధాలుగా నష్టపోతున్నారు. మరోవైపు, ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో మునిగిపోయింది. దిల్లీ నుంచి వచ్చిన నలుగురు సుబేదార్లు, రాష్ట్రంలో కూర్చొని సంపదనంతా బయటకు తరలిస్తున్నారు. భగవంత్ మాన్ కేవలం కేజ్రీవాల్‌కు పైలట్‌గా మాత్రమే వ్యవహరిస్తున్నారు."

**మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అంతం చేసే ధైర్యం వారికి లేదు!**

మరోవైపు, రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి షా ప్రస్తావించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే ధైర్యం 'ఆప్'నకు లేదని, దాన్ని అరికట్టడంలో కాంగ్రెస్, అకాలీలు ఇప్పటికే విఫలమయ్యాయని విమర్శించారు. అయితే వాటిని రాష్ట్రం నుంచి పూర్తిగా తొలగించగలిగే వారు ఎవరైనా ఉన్నారంటే, అది కేవలం నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని షా వ్యాఖ్యానించారు. ఎందుకంటే, తమ ప్రభుత్వం హయాంలో జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేశామని, ఉగ్రవాదం కూడా చివరి దశలో ఉందని, నక్సలిజం నేడు అంతిమ దశకు చేరుకుందని షా పేర్కొన్నారు. కాబట్టి, రాబోయే ఎన్నికల్లో తమను గెలిపిస్తే రెండేళ్లలో పంజాబ్‌లో మాదకద్రవ్యాల వ్యాపారాన్ని సమూలంగా నిర్మూలిస్తామని షా హామీ ఇచ్చారు.

**హామీలను నెరవేర్చిందా?**

మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల కారణంగా పరిశ్రమలు పంజాబ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోతున్నాయని, ఫలితంగా నిరుద్యోగులు పెరుగుతున్నారని షా వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో మాన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను (అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం, వృద్ధాప్య పెన్షన్ మొత్తాన్ని పెంచడం) నెరవేర్చిందా అని ఆయన ప్రశ్నించారు.

ఇదిలా ఉండగా, 2027లో పంజాబ్‌లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అమిత్ షా మాట్లాడారు. ప్రజలు తమకు ఒక్క అవకాశం ఇస్తే అంతా మార్చి చూపిస్తామన్నారు. గతంలో అకాలీదళ్ సర్కార్‌లో బీజేపీ భాగస్వామిగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు పంజాబ్ ప్రజల ఆశీస్సులు తీసుకునేందుకే తాను ఇక్కడికి వచ్చానని చెప్పారు. మోగా ప్రాంతం పంజాబ్‌లోని రాజకీయంగా అత్యంత కీలకమైన 'మల్వా బెల్ట్' పరిధిలోకి వస్తుంది. వచ్చే ఏడాది ప్రారంభంలో ఎన్నికలు జరగనున్న రాష్ట్ర అసెంబ్లీలోని మొత్తం 117 స్థానాల్లో, 69 స్థానాలు ఈ మల్వా బెల్ట్ పరిధిలోనే ఉన్నాయి.

# ఎల్పీజీ సరఫరాలో ఇబ్బందులు లేవు



ఎల్పీజీ సరఫరాలో ప్రస్తుతానికి ఇబ్బందులు లేవని కేంద్ర ప్రభుత్వం మరోసారి తెలిపింది. సిలిండర్ల విషయంలో చాలామంది ఆందోళన చెందుతున్నారని, చాలామంది అవసరం లేకున్నా బుకింగ్ చేస్తున్నారని చెప్పింది. వాణిజ్య సిలిండర్ల విషయంలో రాష్ట్రాలతో మాట్లాడుతున్నామని, ప్రాధాన్య క్రమంలో సరఫరా చేస్తున్నామని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో భారత చమురు శాఖ సంయుక్త కార్యదర్శి(మార్కెటింగ్, ఆయిల్ రిఫైనరీ) సుజాత శర్మ పలు వివరాలు వెల్లడించారు. ఏపీలో వారిపై చర్యలు "సిలిండర్ల బ్లాక్‌మార్కెట్ అరికట్టాలని రాష్ట్రాలను కోరాం. వాణిజ్య సిలిండర్ల విషయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం. సిలిండర్ల అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. ఏపీ, బిహార్, కర్ణాటక, ఒడిశాలో వాణిజ్య సిలిండర్లు నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకున్నాం. ఎల్పీజీ సరఫరాలో గృహాలు, ఆస్పత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నాం. సిలిండర్ బుక్ అవడం లేదని చాలామంది ఫిర్యాదు చేస్తున్నారు. సిలిండర్ల బుకింగ్ వ్యవధి పట్టణాల్లో 25, గ్రామాల్లో 45 రోజులుగా ఉంది. సిలిండర్ల బుకింగ్ ఫోన్, ఐవీఆర్‌ఎస్, ఇతర విధానాల్లో చేయవచ్చు. డిస్ట్రిబ్యూటర్ల వద్దకు వెళ్లి క్యూలో ఉండనక్కర్లేదు. సిలిండర్ల అందుబాటు మేరకు సరఫరా జరుగుతూనే ఉంది. బుకింగ్ చేసుకున్న అందరికీ గ్యాస్ వస్తుంది" అని సుజాత శర్మ తెలిపారు.

**ఆ రెండు నౌకలు ఎప్పుడు వస్తాయంటే?**

"పశ్చిమ గల్ఫ్‌లోని హార్ముజ్ వద్ద 24 నౌకలు ఉన్నాయి. ఎల్పీజీ సరఫరా చేసే 2 నౌకలు హార్ముజ్ నుంచి బయలుదేరాయి. శివాలిక్, నందాదేవి నౌకల్లో ఎల్పీజీ తరలింపు జరుగుతోంది. రెండు నౌకలు ఈనెల 16, 17 తేదీల్లో ముంద్రా, కాండ్లా పోర్టులకు వస్తున్నాయి. గల్ఫ్‌లో ఉన్న భారతీయ నౌకలు క్షేమంగానే ఉన్నాయి. నౌకల్లో ఉన్న భారత సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేవు. హార్ముజ్ జలసంధిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. భారత నావికుల కుటుంబసభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నాం. గడచిన 24 గంటల్లో 30 మంది నావికులు స్వదేశానికి తరలివచ్చారు. పోర్టుల్లో సమస్యలు రాకుండా చూడాలని అధికారులను కోరాం" అని చెప్పారు. ఆ తర్వాత శివాలిక్, నందాదేవి నౌకలు సుమారు 92,700 మెట్రిక్ టన్నుల ఎల్పీజీతో దేశానికి వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా తెలిపారు. మార్చి 16, 17 తేదీల్లో రావొచ్చని తెలిపారు. "పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోని భారతీయ నావికులందరూ సురక్షితంగా ఉన్నారు. గత 24 గంటల్లో వారికి సంబంధించిన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. హార్ముజ్ జలసంధికి పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్‌లో 24 భారతీయ జెండాతో కూడిన నౌకలు ఉన్నాయి. మొత్తం 611 మంది నావికులు ఉన్నారు" అని ఆయన చెప్పారు. భారతీయ సిబ్బంది భద్రతను నిర్ధారించడానికి ఓడ యజమానులతో సన్నిహిత సమన్వయంతో పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. "భారతీయ నౌకలు, అందులోని భారతీయ నావికుల పరిస్థితిని మంత్రిత్వ శాఖ, ముఖ్యంగా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (ఐ+ షిప్పింగ్), ఓడ యజమానులు, మ్యానింగ్ ఏజెన్సీలు, భారత దౌత్య కార్యకలాపాల సమన్వయంతో నిశితంగా పర్యవేక్షిస్తోంది. గత 24 గంటల్లో, షిప్పింగ్ కమ్యూనికేషన్ సెంటర్ అయిన ఐ+ కామ్ 312 ఫోన్ కాల్స్, 460 ఈమెయిల్స్‌ను అందుకుంది. ఆ కమ్యూనికేషన్లు నావికులు, వారి కుటుంబ సభ్యులు, సముద్ర రంగంలోని ఇతర వాటాదారుల నుంచి వచ్చాయి. గత 15 రోజులను పరిశీలిస్తే, మాకు 2,500 కంటే ఎక్కువ ఫోన్ కాల్స్, సుమారు 5,000 ఈమెయిల్స్ వచ్చాయి, వీటన్నింటికీ తగిన విధంగా స్పందన ఇచ్చాం" అని ఆయన చెప్పారు.

# ఎన్‌డీఏ కూటమితో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదు

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ త్వరలో ప్రకటించే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ముఖ్యంగా దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగంపైనే అందరి దృష్టి నెలకొంది. అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్‌డీఏతో పొత్తు ఉంటుందని వార్తలు వస్తోన్న ఈ క్రమంలో విజయ్ పార్టీ క్లారిటీ ఇచ్చింది. ఎన్‌డీఏ కూటమితో పొత్తుకు ఎటువంటి ఆస్కారం లేదని స్పష్టం చేసింది. ఈ విషయమై జరుగుతున్న చర్చలు కేవలం ఊహాగానాలు మాత్రమే అని కొట్టిపారేసింది. టీవీకే జిల్లా కార్యదర్శులతో జరిగిన వర్చువల్ సమావేశంలో పార్టీ బలాబలాలు సహా పొత్తులపై చర్చ జరిగిందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నిర్మల్ కుమార్ తెలిపారు. ఎన్‌డీఏతో పొత్తుకు అవకాశమే లేదన్న ఆయన సిద్ధాంతాల పరంగా బీజేపీ తమకు శత్రువని పేర్కొన్నారు. ఎన్నికల్లో పొత్తు పెట్టుకొని పోటీ చేస్తే విజయావకాశాలు మెరుగ్గా ఉంటాయని జిల్లా కార్యదర్శులు, టీవీకే ప్రధాన కార్యదర్శికి తెలియజేసినట్లు తెలిసింది. ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఈ ప్రచారం జరుగుతోందని పేర్కొంటూ, పార్టీ సభ్యులు అధికారిక ప్రకటనలనే నమ్మాలని కోరారు.



**'తమిళనాడు ప్రజల సమస్యలపై దృష్టి'**

అటు టీవీకేతో పొత్తు గురించి తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్‌ను ప్రశ్నించగా, ఆయన సూటిగా సమాధానం ఇవ్వలేదు. మీరు కూటమి గురించి ఆలోచిస్తున్నారని, తను మాత్రం తమిళనాడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనే దృష్టి ఉంచిన చెప్పారు. ముఖ్యంగా చట్టవ్యవస్థ వైఫల్యం, మహిళల భద్రతపై ఆందోళన చెందుతున్నాని అన్నారు. టీవీకే స్థాపన సమయంలో విజయ్ తమ ప్రధాన రాజకీయ ప్రత్యర్థి డీఎంకే అని, సిద్ధాంతపరమైన ప్రత్యర్థి బీజేపీ అని స్పష్టం చేశారు. అయితే ఎన్‌డీఏ కూటమిలో చేరేందుకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మధ్యవర్తిత్వం చేసినట్లు వచ్చిన వార్తలు వచ్చాయి. దీంతో టీవీకే--ఎన్‌డీఏ కూటమి అవకాశంపై చర్చలు మళ్లీ తెరపైకి వచ్చాయి. టీవీకేను ఎన్‌డీఏలో చేర్చేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆసక్తి చూపుతున్నారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో పార్టీ క్లారిటీ ఇవ్వడంతో పొత్తుపై స్పష్టత వచ్చింది.

**అభ్యర్థుల ఎంపికపై కసరత్తు**

ఇక ఎన్నికల్లో పోటీ చేసేందుకు టీవీకే ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించింది. పార్టీకి వచ్చిన దరఖాస్తుల్లో నుంచి సుమారు 60 మందిని విజయ్ ఇంటర్వ్యూ చేసి కొన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లు సమాచారం. అయితే కూటమి ఏర్పడితే ఆ సీట్లలో కొన్ని మిత్రపక్షాలకు ఇవ్వాల్సి వస్తుందా అనే అంశంపై కూడా జిల్లా నాయకుల అభిప్రాయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్‌డీఏ సీట్ల కేటాయింపుపై చర్చలను ఇంకా ప్రారంభించ లేదు. ఇక అధికార డీఎంకే నేతృత్వంలోని కూటమిలో భాగమైన 21 పార్టీలతో సీట్ల కేటాయింపులపై చర్చలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పొత్తులో భాగంగా మిత్రపక్షం కాంగ్రెస్‌కు డీఎంకే 28 సీట్లు కేటాయించింది

**ఎన్నికల తేదీల కోసం ఎదురుచూపులు**

కాగా, తమిళనాడు అసెంబ్లీ గడువు మే 10న ముగియనుంది. త్వరలోనే ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో అధికార డీఎంకే- కాంగ్రెస్ కలిసి పోటీ చేయనున్నా యి. బీజేపీ-అన్నాడీఎంకే కలిసి పోటీ చేస్తున్నాయి. నటుడు విజయ్ కూడా బరిలోకి దిగడంతో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్ర రాజకీయ పార్టీలతో ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కీలక సమావేశం నిర్వహించారు. ఎన్నికల తేదీల నిర్ణయంలో పండుగల తేదీలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని రాజకీయ పార్టీలు కోరాయి. దీనిని పరిశీలిస్తామని సీఈసీ హామీ ఇచ్చారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే 133 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ 18 సీట్లు, వీసీకే 5 సీట్లు, వీకేకే 4, ఇతరులు 8 స్థానాల్లో గెలుపొందింది. డీఎంకే నేతృత్వంలోని కూటమి మొత్తం 159 సీట్లు సాధించింది. ఎన్‌డీఏ 75 సీట్లు గెలుచుకుంది, అందులో అన్నాడీఎంకే 66 స్థానాల్లో విజయం సాధించింది.

## కాంగ్రెస్ విదేశీ శక్తుల కీలుబొమ్మ



సిల్చార్ (అస్సాం): ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్న ప్రస్తుత తరుణంలో, దేశ ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తూ, కాంగ్రెస్ పార్టీ దేశ ప్రయోజనాలను పణంగా పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. అస్సాంలోని సిల్చార్ వేదికగా శనివారం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ పార్టీ వైఖరిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భారతదేశం సాధిస్తున్న వేగవంతమైన వృద్ధిని జీర్ణించుకోలేకపోతున్న కొన్ని అంతర్జాతీయ శక్తుల చేతుల్లో కాంగ్రెస్ పార్టీ ఒక కీలుబొమ్మగా మారుతోందని ప్రధాని ఆరోపించారు. 'ప్రస్తుతం ప్రపంచమంతటా యుద్ధ వాతావరణం నెలకొంది. ఇటువంటి క్లిష్ట సమయంలో దేశ ప్రజలపై ఆ ప్రభావం పడకుండా తమ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. అయితే బాధ్యతాయుతమైన రాజకీయ పక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్.. దేశంలో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. దేశం ఇబ్బందుల్లో చిక్కుకోవాలని, తద్వారా మోదీని నిందించవచ్చని వారు ఆశిస్తున్నారు' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ శనివారం ఈశాన్య రాష్ట్రాల కనెక్టివిటీని మెరుగుపరిచే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు రూ. 22,860 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న 'షిల్లాంగ్-సిల్చార్ కారిడార్'కు భూమిపూజ చేశారు. 166 కిలోమీటర్ల మేర సాగే ఈ గ్రీన్ ఫీల్డ్ ఫోర్-లేన్ హై స్పీడ్ కారిడార్ పూర్తయితే, గౌహతి నుంచి సిల్చార్ మధ్య ప్రయాణ సమయం ప్రస్తుతం ఉన్న 8.5 గంటల నుండి కేవలం 5 గంటలకు తగ్గుతుంది. ఇదేవిధంగా ప్రధాని మోదీ సిల్చార్‌లోని ఎన్‌హెచ్-306 పై నిర్మించే ఎలివేటెడ్ కారిడార్‌కు భూమిపూజ చేశారు.అలాగే కరీంగంజ్ జిల్లాలోని పత్తర్‌కండి వద్ద కొత్త వ్యవసాయ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అస్సాంలో వ్యవసాయ విద్య, పరిశోధనలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కళాశాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, విపక్షాలు కేవలం విమర్శలకే పరిమితమవుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు.

## లూజ్‌గా పెట్రోల్ అమ్మొద్దు

ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ముందు జాగ్రత్తగా పెట్రోల్, డీజిల్‌ను సీసాలు, డబ్బాలు వంటి విడి పాత్రలలో నిల్వ చేసుకోవడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీ చేసింది. అదే సమయంలో, దేశవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఇటీవల తమిళనాడులోని ఒక రిటైల్ అవుట్‌లెట్‌లో వినియోగదారుడికి లూజ్ కంటైనర్‌లో పెట్రోల్ పోసిన విషయం తమ దృష్టికి వచ్చిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భద్రతా నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, అందుకే ఆ పెట్రోల్ బంక్ లైసెన్సును తక్షణమే సస్పెండ్ చేసి, సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకున్నామని వెల్లడించింది. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో, దేశంలోని అన్ని రిటైల్ అవుట్‌లెట్లు, డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. ఇంధనాన్ని సరఫరా చేసేటప్పుడు భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. పెట్రోల్ వంటి మండే స్వభావం ఉన్న ఇంధనాన్ని అసురక్షిత పద్ధతుల్లో నిల్వ చేయడం వల్ల తీవ్రమైన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం సూచించింది.

## 'భారత నౌకలకు హోర్ముజ్ జలసంధి మీదుగా వెళ్లేందుకు అనుమతి'



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతోన్న వేళ హోర్ముజ్ జలసంధి ద్వారా భారత్‌కు వెళ్లే నౌకలకు సురక్షిత మార్గం కల్పించనున్నట్లు భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలి స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య ఉన్న దీర్ఘకాలిక స్నేహం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హోర్ముజ్‌లో భారత్ నౌకలకు సురక్షిత ట్రాన్సిట్ అనుమతిస్తారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన ఫతాలి భారత్ తమకు మంచి స్నేహితుడని వారికి సురక్షిత మార్గం కల్పిస్తామని ధ్రువీకరించారు.

**'భారత్-ఇరాన్ మధ్య స్నేహం ప్రత్యేకం'**

భారత్, ఇరాన్ మంచి స్నేహబంధం ఉందని, రెండు దేశాలకు పరస్పర ప్రయోజనాలు ఉన్నాయని ఫతాలి తెలిపారు. భారత్ ప్రజల బాధ తమ బాధగా భావిస్తామని, అదే విధంగా ఇరానీయుల పరిస్థితిని భారత్ కూడా అర్థం చేసుకుంటుందని పేర్కొన్నారు. రెండు దేశాలకు సాధారణ ప్రయోజనాలు, ఒకే విధమైన భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు. భవిష్యత్తులో భారత్ కూడా ఇది కొనసాగుతుందన్నారు. ఈ కారణంగానే భారత్ తమకు సాయం చేస్తుందన్నారు

**'భారత ప్రభుత్వానికి సహకారం అందిస్తాం'**

ప్రాంతీయ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వానికి సహకరించాలని ఇరాన్ ఉన్నతాధికారులు తమ రాయబార కార్యాలయానికి సూచించినట్లు ఫతాలి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత ప్రభుత్వానికి అవసరమైన సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. కాగా, తాజాగా భారత జెండాలున్న రెండు ఎల్‌పీజీ (షా+) రవాణా నౌకలు 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' గుండా ప్రయాణించడానికి ఇరాన్ తాజాగా అనుమతించింది.

**హార్ముజ్ జలసంధి మూసివేయలేదన్న ఇరాన్ ప్రతినిధి**

పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న భద్రతా పరిస్థితుల నేపథ్యంలో భారత్, ఇరాన్ నాయకత్వం మధ్య జరిగిన సంభాషణ విజయవంతమైందని ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీం ఇలాహీ తెలిపారు. రెండు దేశాల మధ్య జరిగిన చర్చలు చాలా సానుకూలంగా సాగాయని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, హార్ముజ్ జలసంధిని మూసివేయలేదని స్పష్టం చేశారు. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా కొన్ని నౌకలు ప్రయాణించలేకపోతున్నాయని తెలిపారు. సాధారణంగా అయితే ఇరాన్ ఎప్పుడూ ఈ జలసంధిని మూసివేయాలని కోరుకోలేదని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరగడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇలాహీ అన్నారు.

**'యుద్ధాన్ని ప్రారంభించిన వారే ఆపేయాలి'**

ఇరాన్ ఈ యుద్ధాన్ని ప్రారంభించలేదని ఇలాహీ స్పష్టం చేశారు. అమెరికాతో చర్చలు కొనసాగుతుండగా, దౌత్యపరమైన ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అయితే అకస్మాత్తుగా అమెరికా- ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై దాడి చేశాయని ఆరోపించారు. ఈ దాడుల్లో ఇరాన్‌లో పలు పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. దేశ గౌరవం, భూభాగాన్ని రక్షించేందుకు అవసరమైతే ఏ త్యాగానికైనా సిద్ధమని పేర్కొన్నారు. ఈ యుద్ధాన్ని ప్రారంభించినవారే దాన్ని ఆపాలని, అంతర్జాతీయ నాయకులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఒత్తిడి తీసుకురావాలని ఆయన సూచించారు.

**'భారత్ ప్రజలు ఇరాన్‌కు మద్దతు ఇస్తారు'**

భారత్ ప్రజలు మతభేదాలు లేకుండా న్యాయం కోసం నిలుస్తారని, ఇరాన్‌కు మద్దతు ఇస్తున్నారని ఇలాహీ అన్నారు. భారత్ సంస్కృతి, జ్ఞానం, నాగరికతకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ఆలోచనలను అనుసరించే దేశంగా భారత్ న్యాయాన్ని సమర్థిస్తుందని చెప్పారు.

**ఇరాన్ విదేశాంగ మంత్రితో జైశంకర్ ఫోన్ సంభాషణ**

మరోవైపు ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీతో మరోసారి ఫోన్‌లో మాట్లాడినట్లు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. ఈ సంభాషణలో ద్వైపాక్షిక అంశాలు, బ్రిక్స్‌కు సంబంధించిన విషయాలు చర్చించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఉద్రిక్తతల తర్వాత ఈ ఇద్దరు నేతల మధ్య ఇది నాలుగోసారి సంభాషణ కావడం గమనార్హం. ఈ చర్చల్లో సముద్ర మార్గాల భద్రత, ఇంధన సరఫరా స్థిరత్వం వంటి అంశాలు ప్రధానంగా చర్చించినట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఇఫ్తార్ విందు

**పవిత్రమైన రంజాన్ మాసంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో దావత్ ఏ ఇఫ్తార్**

**గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**



**రాయచోటి మార్చి 14వ ప్రజా జ్యోతి :**పవిత్రమైన రంజాన్ మాసంలో గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గ ముస్లిం సహోదరులకు ఈ నెల 15 వ తేదీ ఆదివారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక భాగంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దలు గౌరవనీయులైన మైనార్టీ మరియు న్యాయాశాఖమాత్యులు ఎన్ఎండి ఫారుక్ హాజరవుతున్నారు. కావున రాయచోటి నియోజకవర్గం ముస్లిం సోదరులందరికీ కూడా నా యొక్క అభ్యర్థన అందరూ మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారి ఇస్తా విందు కార్యక్రమానికి హాజరుకావాలని సవినయముగా అభ్యర్థిస్తున్నాను. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్దుల్ రావుఫ్ ఖాదర్ మొయిద్దీన్ అమీర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీ రామ మందిరం విశేషాలపై ప్రాథమిక పరీక్ష నిర్వహణ



**బనగానపల్లె (కోవెలకుంట్ల) ప్రజా జ్యోతి మార్చి 14 :** కోవెలకుంట్ల మండలంలోని స్థానిక పట్టణంలో అయోధ్య శ్రీ రామ మందిరం విశేషాలపై ప్రాథమిక పరీక్ష శ్రీ వాసవి కన్య కా పరమేశ్వరి మండపం కోవెలకుంట్ల నందు శనివారం దేవి జువెలర్స్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది . ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శ్రీ రామ నవమి వేదికలను పురస్కరించుకొనిశ్రీ రామనాయణం మహా కావ్యము మరియు అయోధ్య శ్రీ రామ మందిరం విశేషాలపై ప్రాథమిక అవగాహన పరీక్ష నిర్వహించడం జరిగిందని , ఈ పరీక్షలో కోవెలకుంట్ల పట్టణ మరియు పరిసర గ్రామాల అన్ని ప్రైవేట్ మరియు ప్రభుత్వ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు 600 మంది పాల్గొన్నాను . అంతేకాకుండా ఉత్సాహ వంతులైన వయసుతో సంబంధం లేకుండా ఇందులో పెద్దలు 50 పెరీక్షలు రాసినట్లు అయన తెలిపారు . విజేతలకు ప్రథమ , ద్వితీయ మరియు తృతీయ బహమతులు ఇవ్వబడుతుంది అన్నారు . .

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాటసాని



**బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి = 14 :** బనగానపల్లె పట్టణం లోనిధనలక్ష్మి కళ్యాణమండపం నందు యాగంటి దేవస్థానం అర్చకులు టంగుటూరు చంద్రశేఖర శర్మ గారి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అవుకు మండల వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గారు. వైసీపీ నాయకులు అబిమానులు పాల్గోన్నారు

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**బనగానపల్లె (కోవెలకుంట్ల)ప్రజా జ్యోతి మార్చి = 14 :** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కోవెలకుంట్లలోని మార్కెట్ యార్డ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. బనగానపల్లి జనసేన పిఓసి సభ్యులు పత్తి సురేష్ బాబు, నాయకులు దోడియం గుర్రప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెన్న కృష్ణుడు, భోధనం ఓబులేసు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు 12 సంవత్సరాలు ఒడిదుడుకులు ఎదుర్కొని పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని కొనియాడారు. అదేవిధంగా భవిష్యత్తు జనసేన పార్టీదే అన్నారు. జనసేన నాయకులు నాగప్రసాద్, ప్రసాద్ మరియు జన సైనికులు నాగేశ్వరరావు, రమేష్, మహేష్, లింగమయ్య,దిలీప్,అల్ల బకాష్,పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన వంట గ్యాస్ ధరలతో సామాన్యుడిని వంట ఇంట్లో మంటలు.

**CPI ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య..**



**బనగానపల్లె ప్రజా జ్యోతి మార్చి = 14 :**శనివారం నాడు బనగానపల్లె పట్టణం అమరజీవి పొట్టి రాములు సెంటర్లో సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ నాయకులు మాట్లాడుతూ... నిత్యవసర సరుకు ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ పై ఒక్కసారిగా 60 రూపాయలు పెంచడం సామాన్య మధ్య తరగతి పేద ప్రజలకు కోలుకోలేని పరిస్థితి ఇప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల సతమతమవుతున్న ప్రజల పైన అదనపు భారాన్ని గోరుచుట్టు పై రోకలిపోటుల మారిన పరిస్థితి. గత కొన్ని రోజులుగాగ గ్యాస్ధరులు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి ఇప్పుడు వెయ్యి రూపాయలు చెల్లిస్తే కానీ గ్యాస్ సిలిండర్ సామాన్యుడి చేతిలోకి రావడం లేదు. ఒకవైపు గ్యాస్ కొరత లేదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నమెంట్ చెపుతున్న అక్రమంగా గ్యాస్ ఏజెన్సీలు ఈరోజు ఒక సిలిండర్ 1500 రూపాయలు విక్రయిస్తున్నారు, ఈ ధరల పెంపు వంట ఇంటికి పరిమితం కాకుండా పరోక్షంగా హోటల్స్ హాస్టల్ పై చిన్న వ్యాపారస్తులపై భారం పడుతుంది ఇతర ఆహార పదార్థాల కూడా పెరుగుదల కూడా కారణమవుతుంది పరోక్షంగా ద్రవ్యల్బన పెరిగి ఆర్థిక మాంద్యాన్ని గురి చేసే విధంగా తయారవుతున్నది, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించి అక్రమంగా దొడ్డి దారిన విక్రయిస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని సిలిండర్లతో నిరసన చేశారు సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు సుబ్బారెడ్డి మండల సమితి సభ్యులు కుళాయి స్వామి శివ నాగయ్య స్వరూప యల్లేశ్వరి హోటల్ రాముడు సుబ్బయ్య మహిళా సమైక్య కార్యకర్తలు పద్మ చంద్రమ్మ మహిళలు పాల్గొన్నారు

# మార్కెట్ యార్డులో మౌలిక వసతులు కల్పించాలి

**గొర్రెల కాపరులను ప్రభ్యూత్వం ఆదుకోవాలి**

**సీపీఐ మండల కార్యధర్శి .శివయ్య**



**బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి 14 :** బనగానపల్లె మార్కెట్ యార్డులో తాగునీటి సదుపాయం మరుగుదొడ్లు నిర్మించాలి దాదాపుగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి బనగానపల్లె గొర్రెల సంతకు అన్ని ప్రాంతాల నుంచి బనగానపల్లెకు వస్తారు ఒక్కొక్క గొర్రెకు మేకకు 30 రూపాయలు వసూలు చేస్తున్నారు అయినా అక్కడ కనీస వసతులు లేవు ఎంతో మంది స్త్రీలు పురుషులు ఈ సంతకు కొనుగోలుదారులు వస్తూ ఉంటారు సిపిఐ గా విజ్ఞప్తి చేస్తా ఉన్నాం వసతులు కల్పించాలి అలాగే వర్షాకాలం రాబోతుంది వ్యాపారస్తులు రైతులు కొనడానికి అమ్మడానికి ఇక్కడికి వస్తారు వర్షం వచ్చినప్పుడు వ్యాపారి తీవ్రంగా నష్టపోతున్నాడు ఒక వ్యాపారి నష్టపోతే పదిమంది గొర్రె కాపరులు నష్టపోతారు ఎందుకంటే ఆ డబ్బు చెల్లించలేడు కాబట్టి సిపిఐ గా విజ్ఞప్తి చేస్తున్నాం అక్కడ రేకుల షెడ్లు నిర్మించాలని అలాగే నియోజక వర్గం లో చాలా మంది గొర్రెలు మేకలు పొట్టేలు వీటిపైనే ఆధారపడి ఉంటారు గత ప్రభుత్వాల్లో గొర్రెల లోన్లు ఇచ్చేవి ఆ స్కీం కింద 20 గొర్రెలు ఒక పొట్టేలు ఇచ్చేది ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆ స్కీమ్ తేవాలని విజ్ఞప్తి చేస్తున్నాం గౌరవ శాసనసభ్యులు ఆర్ అండ్ బి శాఖామంత్రి శ్రీ జనార్దన్ రెడ్డి గారికి గొర్రెల కాపరుల ద్వారా విజ్ఞప్తి నియోజకవర్గంలో ఉన్నటువంటి గొర్రెల కాపరులను ఆదుకోవాలని సిపిఐ విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు సుబ్బారెడ్డి మండల సమితి సభ్యులు శివ నాగయ్య సుబ్బయ్య నరసమ్మ రమేష్ మౌల తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 14 :** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బనగానపల్లె పట్టణంలో జనసేన పార్టీ నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పట్టణంలో ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం దగ్గర జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ఏర్పడ్డ పార్టీ జనసేన పార్టీ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజల మన్ననలు పొందుతున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఖాసిం, షేక్షావలి, రామకోటి,శ్రీనివాసులు, నాగేంద్ర , తిరుమలయ్య, సుధాకర్, చిన్న, రాఘవ తదితరులు పాల్గొన్నారు .

## జనసేన పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలి



**బుట్టాయగూడెం మార్చి 14(ప్రజాజ్యోతి):**-జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం శనివారం మండలంలోని దొరమామిడిలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు మెట్టా బుచ్చిరాజు హాజరై పార్టీ జెండా ఎగురవేసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బుచ్చిరాజు మాట్లాడుతూ జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కష్టపడాలని అన్నారు. తరువాత ఇటీవల జరిగిన చిన్న ప్రమాదంలోఅనారోగ్యానికి గురైన ముప్పినవారిగూడెంకి చెందిన జనసేన కార్యకర్త కాలవ రాజేష్ తండ్రి కృష్ణమూర్తిని పలకరించారు. అనంతరం బుట్టాయగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో క్లీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ స్టేట్ డైరెక్టర్ పాదం నాగకృష్ణ,మండల వైస్ ప్రెసిడెంట్ తీగల గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుండుమొగుల సత్యనారాయణ, ఏఎంసి డైరెక్టర్ తుష్టి చిన్న వెంకటేశ్వరరావు, ఏలేటి ఏడుకొండలు, కైకాల సూరిబాబు, సింగంశెట్టి మనోహర్, కరాటం శ్రీకాంత్, కరిమికొండ శివాజీ, కొక్కెర పద్మరాజు మండల కమిటి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి మార్చి 14 (జి.మదుసుధనరెడ్డి రిపోర్టర్) :** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సం పురస్కరించుకొని శనివారంనాడు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వేడుకలు మిన్నంటాయి. నియోజకవర్గ తాలూకా జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు, ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, యువనేత ఇరిగెల భరత్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయం వద్ద జనసేన పతాకాన్ని ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆవిష్కరించారు. జై జనసేన. జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. 12 ఏళ్లు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశించిన మార్పు కోసం, సిద్ధాంతాల కోసం ప్రతి జనసైనికుడు సైనికుడిలా పనిచేయాలి. రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా పుట్టిన జనసేన పార్టీ, నేడు ప్రజల గుండెల్లో బలమైన స్థానాన్ని సంపాదించుకుంది. రాబోయే రోజుల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్, డాలు.రత్నమయ్య, సజ్జల నాగేంద్ర, మిద్దె రాంపుల్లయ్య, దూదేకుల బాబు, మా భాష , బండి హరి మరియు జనసైనికులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం



గుంతకల్లు మార్చి 14 (ప్రజా జ్యోతి): పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 16వ తేదీ నుంచి ఒకటో తేదీ వరకు నిర్వహించబడును. గుంతక ల్లు పట్టణము నందు తొమ్మిది సెంటర్లలో 2409 విద్యార్థులు పరీక్ష లు రాస్తున్నారు. మండల ములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన పాత కొత్తచెరు వు, వైటీ చెరువు, మొలకల పెంట, నరసాపురంలోని విద్యార్థులు సుమారు 184 మంది గుత్తి మండలంలోని రజాపురం రెసిడెన్షియల్ పాఠశాల నందు పరీక్షకు హాజరుకాబోతున్నారు. పరీక్ష లకు సంబంధించి మౌలిక సదుపాయాలైన ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు ,ఫర్నిచర్, తాగునీటి సరఫరా మరియు మరుగు దొడ్ల సౌకర్యం అన్ని సెంటర్లలో కల్పించడమైనది. గౌరవ అనంతపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీనివాస రావు సందర్శించి ఏర్పాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తప రిచి, ఇన్విజిలేటర్లకు అవగాహ న కల్పించడమైనది.

# కళాపరిషత్ లు, కళాకారుల తోడ్పాటు పాలకొల్లుకు గుర్తింపును తెచ్చాయి.




**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం మార్చి 14.**.పాలకొల్లులోని కళాపరిషత్ ల కృషి, పాలకొల్లు నుండి సినిమా రంగంలో అడిగిడిన కళాకారుల అండదండలు స్థానిక దాతల తోడ్పాటు కళాభిమానుల ప్రోత్సాహం రాష్ట్రంలోనూ జాతీయ స్థాయిలోను పాలకొల్లు పట్టణానికి ఎంతో ఖ్యాతిని గుర్తింపును తీసుకువచ్చారని వారందరూ ప్రజల అభినందనలు అందుకుంటున్నారని పాలకొల్లు వైసిపి ఇన్చార్జి గుడాల గోపి అన్నారు. పాలకొల్లు కళాపరిషత్ ఆధ్వర్యంలో పాలకొల్లు అడబాల థియేటర్ వెనుక ప్రాంగణంలో శు క్రవారం రాత్రి నుండి ప్రారంభమైన పాలకొల్లు కళాపరిషత్ జాతీయ స్థాయి నాటిక పోటీల ప్రారంభోత్సవ సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పాలకొల్లు కళాపరిషత్ కార్యదర్శి జక్కంపూడి కుమార్ అతిధులను వేదిక పైకి స్వాగతించగా అధ్యక్షులు కె వి కృష్ణ వర్మ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ పాలకొల్లు నుండి వెళ్లిన సినిమా రంగంలో అడిగిన కదా ప్రముఖులు దాసరి నారాయణరావు కోడి రామకృష్ణ అల్లు రామలింగయ్య రేలంగి నరసింహారావు వాకాడ అప్పారావు అడ్డాల చంటి వంటి వారితో పాటు అల్లు అరవింద్ అల్లు అర్జున్ వంటి వారు కూడా కళారంగం పట్ల పాలకొల్లుకు ఉన్న పేరును అమరింత పెంచడానికి ప్రోత్సహిస్తూ అన్ని విధాలుగా ఎంతో కృషి చేశారని అన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి యడ్ల తాతాజీ మాట్లాడుతూ అంతకు ముందు పాలకొల్లు ప్రజానాట్యమండలి, దాసరి కల్చరల్ యూనిట్ లలిత కళాంజలి వంటి ఎన్నో కళా సంస్థలు పాలకొల్లులో కళామ తల్లికి సేవలు అందించారన్నారు. పాలకొల్లు కళాపరిషత్ గత 17 సంవత్సరాలుగా కళారంగంలో పాలకొల్లుకు ఉన్న పేరును ఈ తరం వారందరికీ తెలిసే విధంగా నడుపుతున్నారని కొనియాడారు. 40 సంవత్సరాల క్రితం వరకు నాటకరంగానికి ఎనలేని ప్రాముఖ్యత ఉండేదని ఎక్కడ నాటకాలు నాటికలు కళారూపాలు ప్రదర్శించినా ప్రేక్షకులు భారీ ఎత్తున తరలి వచ్చేవారని అన్నారు. టీవీలు కంప్యూటర్సు సెల్ ఫోన్ లు అన్నీ అందుబాటులోకి రావడంతో నాటక రంగానికి ఆదరణ తగ్గి ప్రేక్షకులు సంఖ్య బాగా తగ్గిందన్నారు. నాటకాలు మనిషి ఆలోచన విధానంలో మార్పు తేవడానికి సమాజంలో చైతన్యం కలిగించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. పాలకొల్లుకు చెందిన సినీ నటులు సారిక రామచంద్రరావు మాట్లాడుతూ పాలకొల్లులో కళలకు కళాకారులకు ఎంతో ఆదరణ ఉండేదని ఇప్పుడు కొంత ఆదరణ తగినట్లు కనపడుతున్నదని అన్నారు. పాలకొల్లు బండాడ గుప్తా ఓపెన్ ఎయిర్ థియేటర్ కళా కారులకు కళాపరిచిరిషత్ లకు ఎంతగానో ఉపయోగపడేదన్నారు. ఆ స్థానంలో నిర్మాణం జరిగి అసంపూర్తిగా ఉన్నయన్టీఆర్ కళాక్షేత్రం మంత్రివర్యులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తే కళాపరిషత్ లకు కొంత డబ్బు కొంత సమయము ఆదా అవుతుందని ప్రేక్షకులకు కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేయడంవలన నాటకాలు నాటక పోటీలు పట్ల ప్రజలలో తిరిగి ఆదరణ పెరుగుతుందని అన్నారు. భీమవరం చైతన్య కళాస్రవంతి అధ్యక్షులు రాయప్రోలు భగవాన్ మాట్లాడుతూ సమాజంలో స్ఫూర్తిని నింపటానికి చైతన్యం కలిగించడానికి నాటకాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. గౌరవ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాస రావు ప్రచార కార్యదర్శి మానాపురం సత్యనారాయణ ఉపాధ్యక్షులు విటాకుల రమణ సభ్యులు కొండ ప్రసాద్ ఖండవెల్లి వాసు చిలుకూరు కుమార్ రెడ్డి సత్యనారాయణ వంగా నరసింహారావు నడపను గోవిందరాజులు నాయుడు నడపన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజు ప్రదర్శనగా అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి దేవుణ్ణి చూశా నాటిక ఉషోదయ కళానికేతన్ కాట్రపాడు వారి మంచి మనసులు నాటికలు ప్రదర్శించారు ఈ నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# చాపాడు పరిధిలోని ఖాదరపల్లి గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్




### రికార్డులు లేని 16 వాహనాలు స్వాధీనం!

### 14 సస్పెక్ట్ షీటర్లు, రెడ్ శాండల్ స్మగ్లర్లుకు కౌన్సిలింగ్

### అనుమానితులు, పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు...చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక.

**మార్చి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుఝామున జిల్లాలోని మైదుకూరు సబ్ డివిజన్ చాపాడు పరిధిలోని ఖాదరపల్లి గ్రామంలో " ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా మైదుకూరు డి.ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఖాదరపల్లి గ్రామంలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు మరియు అనుమానితుల ఇళ్లలో, అనుమానిత ప్రాంతాల్లో వేటకొడవళ్లు, బాంబులు మరియు నిషేధిత ఆయుధాల కొరకు అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. తనిఖీ ల్లో రికార్డులు లేని 16 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తక్కువ ధరకు ఇస్తున్నారని రికార్డులు లేని వాహనాలు కొనుగోలు చేయ వద్దని, కొనుగోలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు సూచించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు, రెడ్ శాండల్ స్మగ్లర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థులు ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండా మీరు మీ పనులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై, ఉమెన్ సేఫ్టీ గురించి మైదుకూరు డి.ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి లేదా అనుమానితుల సమాచారాన్ని డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారమివ్వాలని మైదుకూరు డి.ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ సూచించారు. కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లో మైదుకూరు డి.ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, మైదుకూరు రూరల్ సి.ఐ శివ శంకర్, ఖాజీపేట సి.ఐ వంశీధర్, బద్వేల్ సి.ఐ క్రిష్ణయ్య మరియు ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మన ప్రభుత్వ వైద్యశాలలో!.. సర్వికల్ కాన్సర్ క్యాంపియన్!..

### రేఖపల్లి పి. హెచ్.సి!వైద్యాధికారి డాక్టర్ నీలుఫర్!..



**వి.ఆర్.పురం,మార్చి14(ప్రజాజ్యోతి)**మన రేఖపల్లి,ప్రభుత్వ వైద్యశాలో సర్వేకల్ క్యాన్సర్ క్యాంపియన్ ఏర్పాటు చేశామని డాక్టర్ నీలుఫర్,తెలిపారు.శనివారం పోలవరం జిల్లా,వరరామచంద్రాపురం, మండలం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన,హెచ్.పి.వి,టీకా!(గర్భశ్య ముఖ కాన్సర్ )సర్వీకల్ కాన్సర్ ప్రవేశ పెట్టిన కంపియాన్ ను రేఖపల్లి,పి.హెచ్.సి,లో శనివారం,డాక్టర్ నీలుఫర్,ఆధ్వర్యంలో,రేఖపల్లి సర్పంచ్ సరోజిని,సమక్షంలో సర్వీకల్ కాన్సర్ కంపియాన్,నిర్వహించడం జరిగిందన్నారు.ఈసందర్భంగా డాక్టర్ నీలుఫర్,మాట్లాడుతూ,హెచ్.పి.వి, వాక్సిన్ గురించి పిల్లలకు,తల్లి దండ్రులకు ఈవాక్సిన్ గురించి హావగాహన కల్పించామన్నారు.ప్రభుత్వం ప్రకటించిన వయస్సు వారికి 14,15సంవత్సరాలు పిల్లలకు ఈ టీకా వేస్తామని వివరించారు.ఇదివారి తల్లిదండ్రులు అనుమతితో తల్లిదండ్రుల సమక్షంలో ఈవాక్సిన్ వేస్తామన్నారు.దీనికి ఎటువంటి సైడ్ ఆఫేక్ట్ ఉండవని,గర్భశ్య కాన్సర్ కు ఈటీకా నివారణని చెప్పారు.ఇదిభయట వేయించినచో దీనికి 10000 /- పదివేలు రూపాయలు తీసుకుంటారని మన రేఖపల్లి,పి.హెచ్.సి లో ప్రభుత్వం ఫ్రీ గా వేస్తున్నారని సూచించారు.కెన్సర్ కారణంగా మంది మరణిస్తున్నారని,అందరు గమనించి 14,15,సంవత్సరాలు వారి తల్లిదండ్రులు అలోచించి ఈ హెచ్.పి.వి, వాక్సిన్ వేయించవలిసిందిగా కోరుతున్నామన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో రేఖపల్లి సర్పంచ్ సరోజిని,ఆయుర్వేద డాక్టర్ స్వర్ణ లత,పి.హెచ్.ఎన్ భద్రకాళి,ఏ.ఎన్. ఎం,లు,హెల్త్ అసిస్టెంట్స్, స్టాఫ్ నర్స్,ఆశలు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మన రేఖపల్లి పి.హెచ్.సి.లో!.. ఆదర్శవంతమైన వైద్య సేవలు!..

### ప్రత్యేకశ్రద్ధతో పర్యవేక్షణ!..అందరికీ అందుబాటులో!..

### ఆయుర్వేద వైద్యురాలు స్వర్ణలత!..



**వి.ఆర్.పురం,మార్చి14(ప్రజాజ్యోతి)**మన రేఖపల్లి ప్రభుత్వం వైద్యశాలలో ప్రత్యేక శ్రద్ధతో ఆదర్శవంతమైన వైద్యసేవలు అందరికీఅందుబాటులో 24 గంటలు ఉన్నాయని,ఆయుర్వేద వైద్యురాలు స్వర్ణలత,స్పష్టంచేశారు.శనివారం ప్రజాజ్యోతి ప్రతినిధితో డాక్టర్ స్వర్ణలత,మాట్లాడుతూ పి.హెచ్.సి,లో24 గంటలు అద్భుతమైన వైద్యసేవలు అందించేందుకు,సిబ్బంది సిద ్ధంగా ఉన్నారనివివరించారు.లాబ్ టెక్నీషియన్,పార్మాసిస్ట్,డాక్టర్ ఎప్పుడూఉంటా రనిసూ చించారు.ఆయుర్వేద సేవలుఉన్నాయని,నిత్యంరోగులను పరీక్షించి మందులు ఇవ్వడం జరుగు తుం దనితెలిపారు.ఎమర్జెన్సీ సమయంలోఅంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు.మారు మూల ఏజెన్సీగ్రామాలనుండిరోగులు వస్తున్నారని,ఎవ్వరికీ ఇబ్బందులు లేకుండా వైద్యసేవలు చేస్తు న్నామని చెప్పారు.అన్నీ రకాలమందులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అవసరమైన సందర్భాల్లో గ్రామాల్లోమెడికల్ క్యాంపులు ఏర్పాటుచేస్తున్నామని పేర్కొన్నారు .వార్డుల్లో ఉన్నరోగులకు ప్రతీరెండుగంటలకు ఒకసారిపర్యవేక్షణచేస్తామని తెలిపారు.నైట్ డ్యూటీలో ఎమర్జెన్సీలో కూడావిస్తృతంగా వైద్యసేవలుఉంటాయని అన్నారు.మా పరిధి దాటితే కోతులగుట్ట ఆసుపత్రికి "రిఫేర్" చేస్తామనితెలిపారు.పైఅధికారులు సూచనలుసిబ్బంది సహకారంతో అందరికీఅన్నీవేళలావైద్యసేవలు అందించేందుకుసిద్ధంగాఉన్నామన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న కంబాల

### విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి 50 వేలు, అన్నసమారాధన కార్యక్రమానికి 250 కిలోల బియ్యం విరాళం



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 14::** పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవిపట్నం మండలం శరభవరం గ్రామంలో శనివారం జరిగిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు హరతులు పట్టి, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. మహిళలు ప్రదర్శించిన కోలాట నృత్యాలను తిలకించారు.శ్రీ అభయాంజనేయ స్వామివిగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి 50 వేలు రూపాయలు, అన్నసమారాధన కార్యక్రమానికి 250 కిలోల బియ్యం విరాళం అందించారు. కోలాటం చేసిన మహిళలకు, 30 మందికి ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున 15,000, కోలాటం నేర్పిన గురువుకి 5,000 వేలు రూపాయలు ప్రోత్సాహం అందజేశారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూ-వరులను ఆశీర్వదించిన కాటసాని జయమ్మ




**బనగానపల్లె ప్రతినిదిప్రజా జ్యోతి మార్చి = 14 :** బనగానపల్లె నియోజక వర్గంలోబనగానపల్లె పట్టణం నూకల రెసిడెన్సీ నందు యాగంటి పల్లె గ్రామ వైఎస్సార్సీపీ నాయకుడుబండి బ్రహ్మానందరెడ్డి సతీమణి యాగంటి పల్లె సర్పంచ్ బండి వరలక్ష్మి గారి కుమారుడు బండి అమర్నాథ్ రెడ్డి నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి సతీమణి కాటసాని జయమ్మ గారు

# నూతన వధూ-వరులను ఆశీర్వదించిన ఏమ్మేల్యే దంపతులు భూమా అఖిలప్రియ. భార్గవరామ్ గారు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి మార్చి 14 (జి.మదుసుదన్ రెడ్డి రిపోర్టర్ ):** చాగలమర్రి పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు జెట్టి నాగరాజు కుమార్తె ఎంగేజ్మెంట్ ఫంక్షన్ కి చాగలమర్రి పట్టణంలోని ుా= ఫంక్షన్ హాల్లో హాజరై కాబోయే నూతన వధూవరులను నూతన వధూ-వరులను ఆశీర్వదించిన ఏమ్మేల్యే ధంపతులు భూమా అఖిలప్రియ. భార్గవరామ్

# రేపటి నుంచి పదోవ తరగతి పరీక్షలు

### - మండల విద్యాశాఖధికారి కె.రమణ

### మూడు పరీక్ష కేంద్రాలు,పరీక్ష రాసే విద్యార్థులు 460



**దువ్వూరు,మార్చి 14( ప్రజా జ్యోతి )** పదో తరగతి పరీక్షలు రేపటి ( సోమవారం ) నుంచి ఏప్రిల్ 01 వ తేదీ వరకు జరగనున్నట్లు దువ్వూరు విద్యాశాఖధికారి కె.రమణ తెలిపారు. మండల వ్యాప్తంగా 3 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 460 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. వీరిలో బాలికల 263,బాలురులు 197.ఇన్విజిలెటర్లు 25 మంది.పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయని చెప్పారు.నాలుగు ప్రవేట్ పాఠశాలలు, ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల నుంచి పరీక్షలు రాసేందుకు విద్యార్థులు హాజరుకా నున్నారు.పరీక్ష కేంద్రాలలో ఎక్కడ మాస్కాపీంగ్ జరగకుండా జాగ్రత్త తీసుకుం టమన్నారు.పరీక్ష కేంద్రానికి విద్యార్థులు 8:30 గంటలకే చేరుకోవాలని తెలిపారు.అనంతరం పరీక్షలు రాసే విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# మురిగు నీటి కష్టాలు

**బనగానపల్లె ప్రతినిది (కొలిమిగుండ్ల)ప్రజా జ్యోతి.మార్చి 14 :** కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామంలో మురుగునీటి కష్టాలు తీవ్రంగా మారాయి. బెలుం గుహల నుంచి కోవెలకుంట్లకు వెళ్లే ప్రధాన రహదారిపై మురుగునీరు అడ్డంగా ప్రవహిస్తుండటంతో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాహనాల రాకపోకల సమయంలో రోడ్డు పక్కన నడిచే ప్రజలపై మురికి నీరు పడుతోందని వాపోతున్నారు. పంచాయితీ అధికారులు స్పందించి, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు రంజాన్ సందర్బంగా నూతన వస్త్రధానం



**బనగానపల్లె ప్రతినిది (కొలిమిగుండ్ల) ప్రజా జ్యోతి మార్చి = 14 :** బనగానపల్లె నియోజకవర్గంలోని కొలిమిగుండ్ల మండలం మండల విద్యాధికారి భవనం నందు మండల విద్యాధికారి అబ్దుల్ కలాం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు రంజాన్ సందర్భంగా మండల విద్యాధికారి అబ్దుల్ కలాం చీరలను ఇచ్చి సత్కరించడమైనది ఈ సందర్భంగా ఎంపీడీవో దస్తగిరి మాట్లాడుతూ మండల విద్యాధికారికి మండలంలోని మధ్యాహ్న భోజన నిర్వాహకులపై ఉన్న ఆప్యాయత అనురాగాలు ఈ సందర్భంగా కనపడుతున్నాయని అలాగే మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులకు మండలంలో భోజనాన్ని వడ్డించి రుచిగా శుభ్రంగా అందించడం జరుగుతుందని మండలంలో భోజనం నిర్వాహకులు పిల్లలకు భోజనం అందించే కార్యక్రమం చాలా పుణ్యాన్ని తెస్తుందని అలాగే మీకు ప్రభుత్వం కూడా తగిన పారితోష్కాన్ని ఇస్తుంది కాబట్టి మీరు గ్యాస్టోవ్ ఉపయోగించి మంచి భోజనాన్ని అందించవలసిందిగా కోరడమైనది అలాగే ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి గౌడ్ గారు మరియు మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి మరియు మోడల్ ప్రైమరీ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజన నిర్వాహకులు అలాగే ఎం ఆర్ సి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# సకల జనుల క్షేమం కోసమే ఉపవాస దీక్షలు....

### సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**హోళగుంద, మార్చ్ 14,ప్రజా జ్యోతి న్యూస్:–** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో హజరత్ షేక్షావలి, హజరత్ షాషావలి దర్గా సన్నిధానంలో రంజాన్ పవిత్ర మాసం లో కఠోర ఉపవాస దీక్ష ఉన్న ముస్లిం సోదరలకు సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యస్ కె గిరి మాట్లాడుతూ సకల జనుల క్షణం కోసమే ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు పాటిస్తారని అన్నారు.ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దరగప్ప ,దాదావలి, రవి,షేక్షావలి, మెహబూబ్, జవీద్,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉగాది మహోత్సవాలకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారికి ఆహ్వానం..



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి = 14** బనగానపల్లె నియోజకవర్గంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న రాయబారాది, జ్యోతి, రథోత్సవం, వసంతోత్సవ కార్యక్రమాలకు రాష్ట్ర రోడ్లు ఉ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారిని ఆలయ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారుఈ సందర్భంగా శనివారం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి నందవరం ఆలయ చైర్మన్ పీవీ నాగార్జున రెడ్డి గారు, బనగానపల్లె మండల టీడీపీ అధ్యక్షులు పీవీ కుమార్ రెడ్డి గారు, ఆలయ అర్చకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారికి అందజేసి ఆశీర్వాదాలు తెలిపారు.,

# శ్రీరాములవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు మార్చి 14 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి మంగళవారం పట్టణం లోని 37వ వార్డ్ మోదీనబాద్ నందు వెలిసినటువంటి శ్రీరాములు స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా గుమ్మనూరు నారాయణ స్వామి కి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను దర్శించుకొని గుంతకల్లు నియోజవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చికెన్ జగన్, ఓ. చంద్రయ్య, ఎన్. రవికుమార్, బిజెపి నాయకులు గుర్రం సూర్యనారాయణ మరియు గుంతకల్లు పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యక ర్తలు మరియు భక్తాదు లు అనుబంధ కమిటీ సభ్యు లు పాల్గొనడం జరిగింది.

# ఎటపాకలో ఉత్సాహంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

### జనసేన జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు

### కార్యకర్తల ఉత్సాహంలో 13వ ఆవిర్భావ దినోత్సవం



**ఎటపాక, మార్చి 14 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండల పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రజల పక్షాన నిరంతరం పోరాటం:**ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రశ్నిస్తూ వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాలనే ఆశయంతో స్థాపించబడిన పార్టీ జనసేన అని తెలిపారు. పార్టీ విజయవంతంగా 12 వసంతాలు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.

**సమస్యల పరిష్కారమే లక్ష్యం:**ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖలో తన దృష్టికి వచ్చే ప్రతి సమస్యపై తక్షణమే స్పందిస్తూ క్షేత్రస్థాయిలో పరిష్కారం కోసం కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ పనితీరు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా జనసేన పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొమ్ము వెంకట్, రాపోలు కుమార్ స్వామి, గోడేటి నాగరాజు, గుంజ రాజు, తేనె చిన్న వెంకన్న, బొడ్డు ఆనంద్, ఎడ్ల లోకేష్, జెట్టి కృష్ణ, ఓబినేని శివకృష్ణ, కోరుకొండ ధనరాజ్, పర్సిక వీర్రాజు, కోళ్ళ రామ్, పంతటి ఆంజనేయులు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమస్యలపై ప్రజా సంఘాల సందర్శన

### రోగుల ఇబ్బందులను సూపర్డెంట్ దృష్టికి తీసుకెళ్లిన నాయకులు

### ప్రభుత్వం స్పందించకుంటే ఆస్పత్రి సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేస్తాం

**గుంతకల్లు ప్రతినిధి మార్చి 14 (ప్రజా జ్యోతి):** అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొన్న తీవ్రమైన సమస్యల పై ఈరోజు సిపిఐ యమ్ యల్ లిబరేషన్, ఐ ఎఫ్ టి యు మరియు ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో ఆసుపత్రిని సందర్శించ డం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ యమ్ యల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వేమన, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్ మాట్లాడు తూ ఆసుపత్రిలో వైద్యుల కొర త, నర్సింగ్ సిబ్బంది లోపం, పడకల కొరత, సరైన ఔషధా లు లేకపోవడం, అపరిశుభ్రత వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి.పై సమస్యలు మా పరిశీలనలో కనబడడం జరిగి నది. ముఖ్యంగా ప్రజలు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే వారికి వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు ప్రసూతి విభాగంలో సరిప డా సదుపాయాలు లేకపోవ డం, అత్యవసర వైద్య సేవలు సమయానికి అందకపోవడం వల్ల రోగులు మరియు వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందో ళనకు గురి అవుతున్నారు . ఈ విషయం మీద నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నా ము. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవ లు అందించడంలో ప్రొఫెసర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం అమానుషం కొంతమంది డాక్టర్లు కాసులకు కక్కుర్తి పడి వారి నర్సింగ్ హోమ్లకు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నట ముతో రోగులకు వైద్యం అంద క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన డం జరుగుతున్నది. శనివారం ఓపీ విభాగాలు, జనరల్ వార్డు లను, అదే విధంగా ఎమర్జెన్సీ విభాగాలలో ఉన్న ముఖ్య సమ స్యలను తెలుసుకొని హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ మల్లేశ్వరి గారిని కలసి ఆస్పత్రి లో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసు కొని పోవడం జరి గింది .అందులో ముఖ్యంగా డాక్టర్లు నిర్లక్ష్యం, మందుల సదుపా యం, వీల్ చైర్స్, వార్డు ల పరిస్థితి, వార్డులలో సీలింగ్ లీకేజీ, మరి ముఖ్యంగా ప్రొఫెస ర్స్, అసోసియేషన్ ప్రొఫెసర్స్ సరిగా ఓపీ లలో ఉండకపోవ డం పై వివరణ అడగడం జరి గింది, వీటిపై సూపర్డెంట్ డా. మల్లేశ్వరి గారు సంబంధిత డాక్టర్లకు ఫోన్ ద్వారా వివరణ అడగడం జరిగింది.మరియు గతం లో జరిగిన శిశుమరణం పై ఇంకా ఎందుకు చర్యలు తీసుకోలేదు అని అడగ అది కలెక్టర్ మరియు డి.యమ్ ఆధ్వర్యంలో కమిటీ విచారణ లో ఉంది అని చెప్పడం జరిగిం ది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ తక్షణమే పైసమస్యల పైన స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. పై సమస్యలను ప్రభుత్వం పరిష్కరించుకో కుండా ఉంటే ఆందోళన కార్య క్రమాలను చేపడతామని ప్రభు త్వానికి హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నగర అధ్యక్షులు దావీదు బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్ర చర్ల హరి, సీపీఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు టి.యస్ వలి, భీమేష్, రాయలసీమ విద్యా వంతుల వేదిక నాయకులు వెంకటేష్, జై భీమ్ రావు భార త పార్టీ నాయకులు నరేష్, కేఎన్పిఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, నాయకులు నల్లప్ప, సిఎల్ సి నాయకులు ఆదినారాయణ, పి కే యం నాయకులు, విజయ్, అనంత హక్కుల నాయకులు రాహుల్, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు టీవీ రెడ్డి , అల్తాఫ్, ఓ పి డి ఆర్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు సాంబ,నరసప్ప, లక్ష్మీనారాయ ణ, ఈశ్వరయ్య, రామంజి తదితరులు పాల్గొనడం జరిగినది.



# టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు త్రాగునీరు సరఫరా

### బి.జి. హళ్లి గ్రామస్థులకు ఊరట!

### ట్యాంకర్ల ద్వారా గ్రామంలో త్రాగునీరు సరఫరా చేసిన టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ వీరేంద్ర

### ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు



**హోళగుంద, మార్చ్ 14, ప్రజా జ్యోతి న్యూస్: –** హోళగుంద మండలం చిన్నహ్యేట పంచాయతీ పరిధి లోనీ బి.జి. హళ్లి గ్రామం లో త్రాగునీరు సరఫరా చేసే మోటారు చెడిపోవ డంతో గత 15 రోజులుగా తాగునీరు రాక గ్రామ ప్రజ లు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఆలూరు ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి గ్రామం లోవెంటనే తాగునీరు సరఫరా చేయాలని ఆదేశించారు.ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు, గ్రామ టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ వీరేంద్ర శనివారం గ్రామానికి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేశారు.దీర్ఘకాలంగా నీటి కోసం ఇబ్బంది పడుతున్న తమ సమస్యను గుర్తించి, తక్షణమే నీటిని అందించినందుకు గ్రామస్థులు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి,క్లస్టర్ ఇంచార్జ్ వీరేంద్రలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మార్పు కోసం పుట్టిన ఆయుధం..... జనసేన

### ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం



**హోళగుంద, మార్చ్ 14,ప్రజా జ్యోతి న్యూస్–** మండల కేంద్రం లో జనసేన మండల కన్వీనర్ అశోక్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక బస్టాండులో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్రంలో మార్పు కోసం పుట్టిన ఒక ఆయుధం అని అన్నారు. జనసేన వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విలాసవంతమైన జీవితం పక్కనపెట్టి ప్రజాక్షేత్రంలో రోడ్డుమీదికి రావడంతో ఎన్నో ఊర్లకు రోడ్లు వచ్చాయని ఉన్నారు. ఒక సామాన్యుడు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో దేశానికి తెలియజేసిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని అన్నారు.పార్టీ ఆశయాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన యువనాయకుడు వెంకటేష్, చిన్న,రవి,సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 1411 కేసులు పరిష్కారం



**కనిగిరి మార్చి 14 ప్రజాజ్యోతి :** కనిగిరి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.కనిగిరి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 1278, కేసులు పరిష్కారం అయినట్లు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. రూపశ్రీ తెలిపారు. ఈసందర్భంగా క్రిమినల్ కేసులు 39,సివిల్ కేసులు 32,భరణం కేసులు 2,, చెక్ బౌన్స్ కేసులు 5,ఎస్ టి సి 1200 కేసులను ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు.కక్షలు, వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి రాజ మార్గాన్ని అనుసరించాలని రాజీ మార్గమే రాజ మార్గం అని లోక్ అదాలత్ లో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే అని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి జడ్జి బి. రూపశ్రీ అన్నారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు,న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ న్యాయవాదులు,పోలీస్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్లు,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పెల్ బీ పోటీల్లో మెరిసిన శ్రీ సాయి జ్యోతి విద్యా విహార్ విద్యార్థులు



**రొద్దం :ప్రజా జ్యోతి న్యూస్: మార్చి 14:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: రొద్దశీ మండల పరిధిలోని పంచాయతీ పరిధిలోని శేషాపురం గ్రామంలో ఉన్న శ్రీ సాయి జ్యోతి విద్యా విహార్ పాఠశాల విద్యార్థులు స్పెల్ బీ పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారు ఈ విషయాన్ని పాఠశాల కరస్పాండెంట్ పి మౌలాలి తెలిపారు అనంతపురం నగరంలోని సై పుల్ల ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన స్పెల్ బీ పోటీల్లో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు ఈ పోటీల్లో ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నాలుగో తరగతి విద్యార్థిని పి. పోషిత రెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది.అలాగే మరో ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి వరకు అర్హత సాధించారు కల్పి ఎస్సీ కాలనీకి చెందిన ఐదో తరగతి విద్యార్థి ఓ. మోక్షిత్ కల్పి బీసీ కాలనీకి చెందిన మూడో తరగతి విద్యార్థి పి. శ్రీధర్, దండేపల్లి గ్రామానికి చెందిన ఆరవ తరగతి విద్యార్థిని విద్యాశ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు విద్యార్థులు సాధించిన ఈ విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పి మౌలాలి విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు

# జెట్టి వారి నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న భార్గవ్ రామ్ సతీమణి భూమా అఖిలప్రియ దంపతులు..

**చాగలమర్రి , మార్చి 14( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో జెట్టి వారి నిశ్చితార్థ వేడుకలు అంగరంగ వైభవంగా సుభాషిణి రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేశారు.దాదాపుగా 1000 మందికి పైగా నిశ్చితార్థ వేడుకకు హాజరు అయ్యారు. చైతన్య కుమార్ అలైక్య నిశ్చితార్థ వేడుకకు ఆళ్ళగడ్డ నియోజకవర్గం యంఎల్ఏ భూమా అఖిల ప్రియ, భూమా భార్గవ్ రామ్ నాయుడు దంపతులు హాజం య్యి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు , జెట్టి బాలుడు , జెట్టి ప్రసాద్ , జెట్టి సుధాకర్ , జెట్టి సురేష్ ,జెట్టి కుమార్ , జెట్టి సాయి , జెట్టి కుటుంబసభ్యులు , కొలిమి హు





స్సన్ వలి , మౌలాలి , హనీఫ్ , కామిశెట్టి రమేష్ , కామిశెట్టి మధు ,బారిక్ చామల్ , రాజేంద్ర , సల్లా నాగరాజు , సయ్యద్ బషీర్ , ఖాదర్ , మోహన్ , అశ్రఫ్ , గాంధీ , జాట్న బాషా , నవీన్ , సురేంద్ర , తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం నుంచి ప్రారంభం అయ్యే పదవతరగతి పరీక్షల నేపథ్యంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ







**ఆళ్లగడ్డ ప్రజాజ్యోతి మార్చి 14(జి.మధుసుధన రెడ్డి రిపోర్టర్ )** :రేపు సోమవారం నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఈరోజు ఆళ్లగడ్డ పట్టణంలోని గురుకుల పాఠశాలను తనిఖీ చేయడం జరిగిందని, ఎందుకంటే పిల్లలకు సంబంధించి పరీక్ష హాల్లో ఫ్యాన్లు లైటింగ్ సదుపాయాలు సరిగా ఉన్నాయా లేవా అని పరిశీలించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..ఆళ్లగడ్డ పరిసర ప్రాంతాల్లో 10వ తరగతి పరీక్ష కేంద్రల్లో పిల్లలకి ఏమైనా ఇబ్బంది కలగకుండా మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేసేలాగా సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...అలాగే ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీటిని ఏర్పాటు చేసేలాగా సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..లోకేష్ అన్న ఆదేశాల మేరకు గురుకుల పాఠశాల హాస్టల్ ను తనిఖీ చేయడం జరిగిందని చాలావరకు ఫుడ్ విషయంలో కంప్లైంట్ లు రావడం జరిగిందని వీటన్నింటినీ కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

# కృష్ణవరంలో కన్నుల పండుగగా శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్రహా ప్రతిష్ట మహోత్సవం

**--ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు**

**--ఆలయ ధర్మకర్త బొదిరెడ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రతిష్ట ఏర్పాట్లు**

**--ప్రతిష్ట సందర్బంగా భక్తులకు మహా అన్నదానం**

**కాకినాడ జిల్లా మార్చి 14( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.గ్రామ పెద్దలు బొదిరెడ్ల సుబ్బారావు ఉమామహేశ్వరి దంపతులచే జరిగిన శ్రీ సీతారామ,లక్ష్మణ,భరతశత్రుఘ్నుల విగ్రహాల ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు,టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మణిమ్మ దంపతులు హాజరై సీతారాముల పట్టాభిషేక విగ్రహాలను దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. ప్రతిష్ట సందర్బంగా వచ్చిన భక్తులకు భారీ అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్ర హ ప్రతిష్ట మహోత్సవానికి హా జరై స్వామి వారిని దర్శించు కుని తీర్థప్రసాదాలు స్వీకరించ డానికి వచ్చిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామన్నారు.శ్రీ సీతారాముల ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో య డాలి రాంబాబు,జీను మణి బాబు,కొత్త కొండబాబు,దేవరపల్లి మూర్తి,పాలచర్ల నాగేంద్ర చౌదరి,మాజీ ఎంపీటీసీ బొదిరెడ్ల పుష్పా రత్నం, కంచుమర్తి రాఘవ, బొడ్డేటి సుమన్,అడ్డాల త్రిమూర్తులు, శర కణం రాజబాబు, అరిపి పోలీస్,అధిక సంఖ్య లో భక్తులు, నాయకులుపాల్గొనిశ్రీసీతారాములు వారిని దర్శించుకున్నారు.



# మన,వి.ఆర్.పురంలో!...జనసేనపార్టీ13వ ఆవిర్భావ దినోత్సవం!







## జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!...

**వి.ఆర్.పురం,మార్చి14(ప్రజాజ్యోతి) :** ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రతీకార్యకర్త,ప్రతీ జనసైనికుడు పనిచేయాలని జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, జనసైనికులకు విజ్ఞప్తి చేశారు. శనివారంజనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సం పురస్కరించుకొని,వి.ఆర్.పురం,మండలంలో భారీర్యాలీ నిర్వహించారు.పార్టీ కార్యాలయంలో వేడుకలు మిన్నంటాయి. తొలుత పార్టీ కార్యాలయంవద్ద జనసేన పతాకాన్ని అధ్యక్ష కార్యదర్శిలు,ములకాల సాయికృష్ణ, బాగుల అంజన్ రావు, జనసేనపార్టీ జెండా ఆవిష్కరించారు.జై జనసేన.జై పవన్ కళ్యాణ్,అంటూ నినాదాలు చేశారు.12 ఏళ్లు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు,తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ,మాట్లాడుతూ జనసేన అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఆశించిన మార్పు కోసం,సిద్ధాంతాలకోసం ప్రతి జనసైనికుడు సైనికుడిలా పనిచేయాలి.రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా పుట్టిన జనసేన పార్టీ, నేడు ప్రజలగుండెల్లో బలమైన స్థానాన్ని సంపాదించుకుందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో వి.ఆర్.పురం,మండలంలో రంపచోడవరంనియోజకవర్గంలో పార్టీనిమరింత బలోపేతం చేస్తాంమని స్పష్టంచేశారు.ప్రశ్నిస్తానని ప్రజల పక్షాన పోరాడుతానని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,చెప్పిన మాటలు చెవిలో ఇప్పటికీ మారుమ్రోగుతున్నాయని వివరించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు జనసేనపార్టీ కీలక భూమిక పోషిస్తుందని వివరించారు.తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,మాట్లాడుతూ నాయకుడంటే పవన్ కళ్యాణ్,లా ఉండాలని,ఎన్నేళ్లయినా కూటమి ప్రభుత్వం కలిసికట్టుగానే, ఉంటుందని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఒక్కటేనని నీతివంతమైన పాలన సాగుతోందని,ఎవ్వరి కళ్ళుపడకుండా ఉండాలన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్నీరంగాల్లో సమగ్రాభివృద్ధికి కలిసి పని చేస్తున్నారని వారన్నారు.ఈ సందర్భంగా జనసేనపార్టీకి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,అభిమానులకు,జనసైనికులకు, జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, మాట్లాడుతూ,సైకోపాలన పోయింది,ప్రజలు సంతోషంగా ఉన్నారు.రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంది,ఇక సైకో ఆటలుసాగవని హెచ్చరించారు.ఈ సందర్భంగా జనసైనికులకు, అభిమానులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.భారతీయ జనతా పార్టీ నాయకులు ముత్యాల రాంబాబు,ఇందారపు ప్రసాద్,మాట్లాడుతూ ఎన్ని సంత్సరాలైనా కూటమి కూటమిగానే ఉంటుందని, అందులో ఏలాంటిసందేహాలు అవసరం లేదని స్పష్టంచేశారు.రాబోవు స్థానికసంస్థల ఎన్నికల్లో కూటమిగానే పోటీ చేస్తాం అన్నీ స్థానాలు గెలుపుదిశగా ప్రచారం నిర్వహిస్తామన్నారు.అనంతరం రేఖపల్లి ప్రభుత్వం వైద్యశాలలో రోగులకుపండ్లు,పాలు,బ్రెడ్, పంపిణీచేశారు. ఈకార్యక్రమంలోజనసైనికులు,కూటమి నాయకులు అభిమానులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి.



**పోరుమామిళ్ల, అర్బన్ మార్చి 14(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోరుమామిళ్ల లో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పోరుమామిళ్ల పట్టణంలో ముస్లిం సోదరులకు శనివారం 'రంజాన్ తోఫా' కిట్లను పంపిణీ చేశారు. ఏపీ టూరిజం మాజీ డైరెక్టర్ అల్లాబకష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దాదాపు 370 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను ఎమ్మెల్సీ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పండుగ వేళ పేద ముస్లింలకు ఇలాంటి సహాయ సహకారాలు అందించడం శుభపరిణామమని, పవిత్ర మాసంలో సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో పుణ్యఫలమని పేర్కొన్నారు.కార్యక్రమ నిర్వాహకులు అల్లాబకష్ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో తోటి ముస్లిం సోదరులకు సహాయం చేయడం తమకు ఎంతో సంతృప్తిని, ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, లబ్ధిదారులు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ దేవర ఉత్సవాల్లో భాగంగా కబడ్డీ టోర్నమెంట్




**హొళగుంద, మార్చ్ 14,ప్రజా జ్యోతి న్యూస్-:-** హొళగుంద మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో గ్రామ దేవతలు శ్రీ బంగారమ్మ దేవి, కొల్లపురమ్మా దేవి, సుంకాలమ్మ దేవిల దేవర సందర్భంగా యువతను ప్రోత్సహించేందుకు మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు విరుపాక్షి, మల్లయ్య, చంద్ర, వీరేష్, భద్ర, బసవ తదితరులు తెలిపారు.ఆసక్తిగల కబడ్డీ జట్లు ఈ నెల 21 తేదీ లోపు నిర్వాహకుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.22 తేదీ ఆదివారం సాయంకాలం 4 గంటల నుంచి మొదటి మ్యాచ్ ప్రారంభం అవుతుందని అన్నారు.22 న సెమీ ఫైనల్,23 న ఫైనల్ మ్యాచ్ ఉంటుందని తెలిపారు.విజేతలకు మొదటి బహుమతి రూ.20000 రూపాయలు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోవిందు గౌడ్, రెండవ బహుమతి రూ.15000 రూపాయలు టిడిపి నాయకులు, ఏ ఎన్ బి ఎస్ శివప్రకాష్, మూడవ బహుమతి రూ.10000 రూపాయలు సి. మంజునాథ్ అందించనున్నారని తెలిపారు. అదేవిధంగా ఇతర స్పాన్సర్ల సహకారంతో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.టీము ఎంట్రీ ఫీజు రూ.700 రూపాయలు ఉంటుందని,కబడ్డీ పోటీలు పెద్దహ్యాట గ్రామలో శ్రీ వీరభద్రస్వామి వారి మైదానంలో జరుగుతుందని తెలిపారు.ఇతర వివరాలకు 7093144891,8297491992, 6300024892, 8688858934 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# కడప ఆర్డీవో కార్యాలయంలో గ్యాస్ ఏజెన్సీలతో సమావేశం నిర్వహించిన కడప ఆర్డీవో భవన ఐఏఎస్.



**మార్చి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కడప ఆర్డీవో కార్యాలయంలో గ్యాస్ ఏజెన్సీలతో సమావేశం నిర్వహించిన కడప ఆర్డీవో భవన ఐఏఎస్. గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యాలకు సూచనలు ఇచ్చారు. అందులో..ఎల్పిజి సిలిండర్ లకు స్పాట్ బుకింగ్ అనుమతించబడదు అని, ఎల్పిజి సిలిండర్ లను ఓటిపి ఆధారంగా బుకింగ్ చేయాలి. ఎల్పిజి సిలిండర్ ముందుగా అందజేసే విధానం ఆధారంగా చేయాలి. ఎల్పిజి పంపిణి సంస్థలు తప్పనిసరిగా స్టాక్ బోర్డును ప్రదర్శించాలి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎల్పిజి సిలిండర్ సరఫరా చేయాలి. వినియోగదారుల నుంచి అదనపు డెలివరీ చార్జీలను వసూలు చేయకూడదు. డెలివరీ చార్జీలను వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.గ్యాస్ బుకింగ్, మరియు ఏదైనా సమస్యలు ఉన్న ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08562 295990 కు ఫిర్యాదు చేయండి. ప్రజలు ఖాళీ ఎల్పిజి సిలిండర్ ఉంటేనే మాత్రమే రిజిస్టర్ మొబైల్ నెంబర్ బుకింగ్ కొరకు కింద తెలిపిన విధముంగా బుక్ చేసుకోవలెను.

**ఐ వి ఆర్ ఎస్ ద్వారా బుకింగ్. :**
ఐఓసీఎల్ కొరకు 7718955555
బీపీసీఎల్ కొరకు 7715013245 /7718012345
హెచ్పీసీఎల్ కొరకు 8888823456
మిస్డ్ కాల్స్ ద్వారా బుకింగ్..
ఐఓసీఎల్ కొరకు 8454955555
బిపిసిఎల్ కొరకు 7710955555
హెచ్పిసిఎల్ కొరకు 9493602222.

# పేదవాడి ఆకలి మంటల్లో నుండి ఉద్భవించిన పార్టీ జనసేన పార్టీ

: వాసగిరి మణికంఠ

గుంతకల్లు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ సేవ స్ఫూర్తితో పలు సేవా కార్యక్రమాలు...



**గుంతకల్లు మాజీ 14 (ప్రజా జ్యోతి):** జనసేన పార్టీ 13వ ఆవిర్భావం సందర్భంగా పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సేవ స్ఫూర్తితో మొదట గుంతకల్లు పట్టణం లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మనకంట జనసైనికులు వీర మహిళలతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి, అమృత వర్షిని అనాధ ఆశ్ర మంలో మండల అధ్యక్షుడు కురువ పురుషోత్తం ఆధ్వర్యం లో కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గుత్తి పట్టణం రాయల్ సర్కిల్లో అల్పాహార వితరణతో పాటు పట్టణ అధ్యక్షుడు పాటిల్ సురేష్ అధ్యక్షతన ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం వాసగిరి మణికంఠ చేతుల మీదుగా జరిగింది. తైక్వాండో లో జాతీయ పతాకాలు సాధించి పేద పిల్లలకు ఉచిత శిక్షణ, వసతి కల్పిస్తున్న శ్రీ సాయి తేజ కి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ పేదవాడి ఆకలి మంటల్లో నుండి ఉద్భవించిన పార్టీ జనసేన పార్టీ అని జనసే న అధినాయకుడు పవన్ కళ్యాణ్ సామాజిక బాధ్యతతో స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో పార్టీని స్థాపించి 2024 ఎలక్షన్లలో ప్రజల కోసం తనను తాను తగ్గించుకొని 100% స్ట్రైక్ రేట్ తో హెచ్చింప బడ్డ ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. నిజాయితీ నాయకుడి వెంట నడవడం చాలా గర్వంగా ఉందని, అంతేకాక పంచాయ తీరాజ్ శాఖకే వన్నె తెచ్చి గ్రామాల్ని అభివృద్ధి పరచడం ఆయనకే సాధ్యమని వ్యాఖ్యా నించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మరియు గుత్తి పట్టణ, మండల జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రష్యాలో సత్తా చాటిన రుద్రవరం వాసి.







**రుద్రవరం మార్చి 14 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండల కేంద్రం రుద్రవరం లోని చాకలి పేటకు చెందిన పక్కిరయ్య అంతర్జాతీయ వేదికపై తెలుగు గడ్డ గర్వపడేలా అరుదైన విజయాన్ని సాధించారు. రుద్రవరం వంటి మారుమూల గ్రామం నుండి రష్యా రాజధాని మాస్కో వరకు సాగిన ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం. ప్రస్తుతం మాస్కోలోని సిటీ హైస్కూల్లో జంప్ రోప్ ట్రైనర్గా విశేష సేవలు అందిస్తున్న ఆయన, తన ప్రతిభకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన "ఉత్తమ జంప్ రోప్ ట్రైనర్ అచీవ్మెంట్ అవార్డు"ను అందుకున్నారు. ఈ సందర్భంగా పక్కిరయ్య మాట్లాడుతూ, "మన ఊరి మట్టిలో ఆడుకుంటూ పెరిగిన నాకు, ఈరోజు మాస్కో వంటి అంతర్జాతీయ వేదికపై ఈ గౌరవం దక్కడం కలలా అనిపిస్తోంది క్రమశిక్షణతో కష్టపడితే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని, ఈ పురస్కారాన్ని నా తల్లిదండ్రులకు మరియు నా గ్రామం రుద్రవరం ప్రజలకు అంకితం ఇస్తున్నాను" అని తన సంతోషాన్ని పంచుకున్నారు.



# ఆలూరు రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ బి.ఎస్.కృష్ణారెడ్డి

గుంతకల్లు మార్చి 14 (ప్రజా జ్యోతి): స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ నాలుగో సారి ఎన్నికైన ఆలూరు రామిరెడ్డి పి అనంతపురంలోని తమ స్వగృహంలో గుంతకల్లు న్యాయవాది డాక్టర్ బి.ఎస్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా వేసి బొకే అందజేసి ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఏపీలో ఉగాదికి జాబ్ క్యాలెండర్ 10,000 ప్రభుత్వ ఉద్యోగాలు

**అమరావతి :** రాష్ట్ర ప్రభుత్వం ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడానికి సిద్ధమవుతోంది. మొత్తం 10,000 పోస్టులు మూడు సంవత్సరాల్లో దశలవారీగా భర్తీ చేయాలని ప్రణాళిక రూపొందించారు.

**ప్రతిపాదిత పోస్టులు:**

పాఠశాల విద్య & ఇంటర్ -- 3,000
SI & కానిస్టేబుళ్లు -- 3,000
విశ్వవిద్యాలయ సహాయ ఆచార్యులు -- 1,500
AE పోస్టులు -- 500
సంక్షేమ వసతి గృహాల వార్డెన్లు -- 200
అటవీశాఖ -- 100
స్టాటిస్టిక్స్ అధికారులు -- 200
గ్రూప్–1 -- 100
గ్రూప్–2 -- 500

మూడు సంవత్సరాల్లో దశలవారీగా భర్తీ ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేసే ప్రణాళిక యువతకు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

# వెంకన్నగూడెంలో అగ్నిప్రమాదం బాధితులకు జేకేసీ ట్రస్ట్ భరోసా

సోడే అర్జున్ కుటుంబానికి నిత్యావసరాల పంపిణీ

ఇంటి నిర్మాణానికి సిమెంట్ రేకులు, పైపులు అందిస్తామని హామీ




**కూనవరం, మార్చి 14 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలం వెంకన్నగూడెం గ్రామంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఓ కుటుంబం తీవ్ర నష్టాన్ని చవిచూసింది. గ్రామానికి చెందిన సోడే అర్జున్కు చెందిన తాటాకు ఇల్లు శుక్రవారం రాత్రి సుమారు 7.30 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది.మంటలు వేగంగా వ్యాపించడంతో ఇంట్లో ఉన్న నిత్యావసర సామగ్రి, గృహోపకరణాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఒక్కసారిగా చోటుచేసుకున్న ఈ ఘటనతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే జేకేసీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ జమాల్ ఖాన్ స్పందించి బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. ట్రస్ట్ తరఫున తక్షణ సహాయం అందిస్తూ కుటుంబానికి అవసరమైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఇల్లు కోల్పోయిన సోడే అర్జున్ కుటుంబానికి అండగా ఉంటామని, కొత్త ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్ రేకులు, పైపులను అందజేస్తామని ఈ సందర్భంగా డాక్టర్ జమాల్ ఖాన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వమని పేర్కొన్నారు. సోడే అర్జున్ కుటుంబం తిరిగి సాధారణ జీవితం ప్రారంభించేందుకు ట్రస్ట్ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. జేకేసీ ట్రస్ట్ చేస్తున్న సేవలను గ్రామస్తులు ప్రశంసించారు.డాక్టర్ జమాల్ ఖాన్ ఉదారతను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పోడియం అప్పారావు, సల్మాన్ రాజు, కుంజా అనిల్,కారంరత్తయ్య,ముచ్చికవెంకటేష్తదితరులుపాల్గొన్నారు.

# (ఆర్టిఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ శ్రీ సత్య సాయి జిల్లా సెక్రటరీగా ఎం నరసింహమూర్తి ఎంపిక



**పెనుగొండ: ప్రజా జ్యోతి న్యూస్: మార్చి 14:శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:** పెనుకొండ పట్టణం నందు (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా గత నెల ఫిబ్రవరి 22వ తేదీ న చిత్తూరు జిల్లాలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆర్టిఐ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నా రవికుమార్, రాష్ట్ర అధ్యక్షులు జొన్నావుల సురేంద్ర మరియు రాష్ట్ర జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్ వీరందరూ కలిసి ఎం నరసింహమూర్తిని శ్రీ సత్య సాయి జిల్లా సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగినది. ఈ విషయమై శనివారం పెనుకొండ పట్టణం నందు (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ కురుగుంట గోవిందు అధ్యక్షతన ఎం నరసింహమూర్తికి నియామక పత్రాన్ని మరియు ఐడి కార్డును అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా కూరుగుంట గోవిందు మాట్లాడుతూ సంస్థ నిబం ధనలకు లోబడి పని చేయాలని మరియు జిల్లా వ్యాప్తంగా సమాచర హక్కు చట్టం వ్యాపించే విధంగా పనిచేయాలని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు పారదర్శకతతో సమాచార హక్కు చట్టంలోని నిబంధనకు లోబడి పనిచేసి ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన విషయాలపై సమాచార అడిగే అర్జీ దారులకు తొందరగా సమాచారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సకాలంలో సమాచారం అందించని అధికారులపై ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు చట్టం కమిషన్ కు జాతీయ సమాచార హక్కు కమిషన్ ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రం అందుకున్న నరసింహమూర్తి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా బాధ్యతలను అప్పగించిన సంస్థ నిబంధనలకు లోబడి పని చేస్తానని తన వంతు ఆర్టీఐ చట్టం బలపడే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర జిల్లాస్థాయి కమిటీ సభ్యులకు వ్యవస్థాపక అధ్యక్షులకు రాష్ట్ర అధ్యక్షులకు జనరల్ సెక్రెటరీకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోనాపురం పెద్దన్న లక్ష్మీనారాయణ పిడి ఎం శ్రీనివాసులు ఐ ఓ సీ డీలర్ తదితరులు పాల్గొన్నారు

# శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో మోటర్లు రిపేరు చేయించిన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు...!!








**జి.కొండూరు:( మార్చి 14,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి.కొండూరు మండల పరిధిలోని విద్యానగరం పినపాక సమీపంలో తారకరామా ఎత్తిపోతల పథకం మరమ్మత్తులకు గురికావడంతో మోటర్లు ఆగిపోవడంతో రైతులు తాగునీటి కోసం పలు ఇబ్బందులు పడ్డారు. ఈ తరుణంలో మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ 16 రోజులు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఒకరోజు తారకరామా ఎత్తిపోతల పథకం గురించి రైతులు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులు గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం అనుకూలంగా స్పందించడంతో శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మరమ్మత్తుల నిమిత్తం మోటార్లు కనుగొలు నిమిత్తం 5 కోట్లకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఆ నిధులు మంజూరు అయ్యేలోపు రైతులు ఇబ్బందులు పడకుండా పంట పొలాలు నష్టపోకుండా ఉండేటందుకు,తాత్కాలిక మోటార్ల మరమ్మతులు చేపట్టి రైతులకు సాగు నీటిని అందించాలని జి.కొండూరు మండల తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావుకి బాధ్యతలు అప్పగించారు. ఈ నేపథ్యంలో వెంటనే వేములకొండ వెంకటేశ్వరరావు శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఇచ్చిన బాధ్యతలను వెంటనే స్పందించి ఆయన ఈలప్రోలు వద్ద మొదటి పంప్ హౌస్ లో ఒక మోటార్ను రిపేర్ చేయించి,నీటిని దిగువకు విడుదల చేశారు.దీనితో ఎండిపోతున్న పంట పొలాలకు జీవం పోసినట్లు అయ్యిందని ఆయా గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మెట్ట ప్రాంత రైతులకు సాగునీటిని అందించాలని ప్రధాన సంకల్పంతో... టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మోటర్ ను రిపేర్ చేయించి రైతుల పంటల పొలాలకు నీరు అందించడం అభినందనీయమన్నారు. మిగిలిన పంపు హౌస్ లో కూడా మోటార్లను మరమ్మత్తులు చేపట్టి రైతులకు తాత్కాలికంగా తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తెలిపారు.

# వెంకన్నగూడెం అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే శిరీష దేవి ఆర్థిక సహాయం

షార్ట్ సర్క్యూట్తో పూరిల్లు దగ్ధం -- నిరాశ్రయులైన కుటుంబం

విషయం తెలుసుకుని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే

ఫోన్ పే ద్వారా రూ.10 వేల తక్షణ సహాయం

బాధితులకు సహాయం అందజేసిన టీడీపీ నాయకుడు ఎచ్చు రవి

ఎమ్మెల్యే సేవలకు మండల ప్రజల అభినందనలు






**కూనవరం, మార్చి 14 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం వెంకన్నగూడెం గ్రామంలో శనివారం రాత్రి జరిగిన అగ్నిప్రమా దంలో సోడే అర్జున్కు చెందిన పూరిల్లు పూర్తిగా కాలిపోయింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ ఘటనలో కుటుంబం నిరాశ్రయులుగా మారింది.ఈ విషయం తెలుసుకున్న కూనవరం టీడీపీ మండల గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి వెంటనే రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ఫోన్ పే ద్వారా ఎచ్చు రవికి పంపించారు. అనంతరం ఆ మొత్తాన్ని బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా అందజేశారు. కూనవరం మండలంలో ఎవరైనా ఆరోగ్య సమస్యలు, విపత్తులు లేదా మరణాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో తన వంతు సహాయం అందిస్తానని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ పేర్కొంటున్నారని స్థానిక నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా బాధితులకు వెంటనే సహాయం అందించిన రాష్ట్ర ఎస్టీ సంక్షేమ చైర్పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్కు మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చింతూరు, మార్చి 14:ప్రజాజ్యోతి :** చింతూరు మండలంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా జనసేన వీరమహిళ తీగల కవిత చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చట్టి జంక్షన్ నుండి ఐటిడిఏ కార్యాలయం వరకు జనసైనికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వీరమహిళ తీగల కవిత, మండల అధ్యక్షుడు మడివి రాజు, సీనియర్ నాయకుడు పయ్యాల నాగేశ్వరరావులు మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యక్షులు



తీగల రవి, ప్రధాన కార్యదర్శి బేడే సతీష్, కారం దుర్గారావు, సంయుక్త కార్యదర్శులు మడివి రవి, దోమల భగత్,



మీడియం సుధీర్, కుంజా నాగు, కొవ్వాసి వెంకటేష్, నగేష్, మహేష్, పొడియం నాగార్జున్, పయ్యాల ప్రవీణ్, ప్రదీప్ తదితర జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నతస్థానం

బద్వేల్ అర్బన్ సీఐ రామ కృష్ణ

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 14 (ప్రజా జ్యోతి) :** ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని బద్వేల్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. రత్నం స్కూల్ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి అర్బన్ సీఐ, కడప డ యాసిస్ ఛాన్సెలర్ రెవ. రెంట్ ఫాదర్ యల్. ఆరోగ్య రాజ్,టేకూర్ పేట్ మెడికల్ ఆఫీసర్ టి. శ్రీ విద్య, బద్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.వి. యన్. ప్రసాద్, ప్రొద్దుటూరు ఏపీఎస్ఆర్టీసీ. సూపరిండెంట్ వాణి రత్నం ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫాదర్. యల్. ఆరోగ్య రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, చదువుతోనే ఏదైనా సాధించవచ్చని, మనిషి మనుగడకు చదువు, సంస్కారం ఎంతో అవసరమని సూచించారు. మార్చి నెల 16 వ తేది నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని విద్యార్థులు చదవడం, రాయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సైనికుడికి ఆయుధం ఎంత అవసరమో ప్రతి విద్యార్థికి పరీక్షల కొరకు అభ్యసన అనే ఆయుధం ద్వారానే జ్ఞానం మరియు శక్తిని సంపాదిస్తారని, అభ్యసన ద్వారానే మానసిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయన్నారు. తద్వారానే విజయం సునాయసన మవుతుందని పేర్కొన్నారు. ప్రముఖ న్యాయవాది పి. వి. యన్. ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, అందుకు తగ్గట్టుగానే తన ఆలోచన, తపన ఉండాలన్నారు. చదివింది చదవాల్సింది మాత్రమే గుర్తుకు రావాలని, అర్థం కాని అంశాలను గురువులను గాని లేదా తన తోటి విద్యార్థులను గానీ అడిగి తెలుసుకొని అంశమయ్యేంత వరకు పట్టు వదలని విక్రమార్కుడిలా ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ టి. రత్నం మాట్లాడుతూ ఈ పరీక్షల సమయం విద్యార్థులకి అత్యంత విలువైన సమయమని, ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని పాఠ్యంశాలను ప్రణాళికాబద్ధంగా చదువి,పూర్తి సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యసన ఎంత బలంగా ఉంటే అంత ఎక్కువ ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అభ్యసన వలన ఆత్మవిశ్వాసం అమాంతం పెరిగి, పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి ఒత్తిడి ఉండదన్నారు. టేకూర్ పేట్ మెడికల్ ఆఫీసర్ ఐతీ. టి . శ్రీవిద్య మాట్లాడుతూ నేటి కాలంలో అవసరానికి మించి వాడుతున్న పరికరం మొబైల్ ఫోన్ అని, ఇది సమయాన్ని వృధా చేయడమే కాకుండా, చదువుపై ఏకాగ్రత లేకుండా చేస్తుందని, మెదడుపై, కంటి చూపుపై ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. ప్రస్తుతం పరీక్షలు పూర్తి అయినంత వంకు పక్కన పెట్టకపోతే సంవత్సరం మొత్తం కష్టపడ్డ శ్రమ వృధానే అవుతుందన్నారు. కాబట్టి విద్యార్థులందరూ కష్టపడి ఇష్టంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి..ఈ కార్య క్రమంలో హెడ్ మాష్టర్ జి. సుబ్బయ్య, ఉఫాద్యాయనీ ఉఫాధ్యాయులు సరోజమ్మ,బ్యూలా, అనూష, కల్పన,లాల్ బూ,అంజలి,రాజ కుమారి, నాగలక్ష్మి, ,జిలాని, రజియా,హరిత,ఫార్వతి,హరిక్రృష్ణ,శివ కుమార్, నాగ రాజు నాగయ్య,విద్యార్థులు తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్లలంతా హెచ్.పి.వి వాక్సిన్ వేయించుకోవాలి

- బాలికల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత
- బాలికల ఆరోగ్యం బాగుంటేనే ,భవిష్యత్ సమాజం బాగుంటుంది
- చిన్న వయస్సులోనే టీకా వేయించడం ద్వారా కాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను ముందుగానే నివారించవచ్చు
- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** గర్భాశయ కాన్సర్ నివారణకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న హెచ్.పి.వి వాక్సిన్ ను 14 నుండి 15 వయస్సు గల ఆడపిల్లలందరూ తప్పనిసరిగా వేయించుకోవాలని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో సచివాలయంలో 11,12 సంవత్సరాలు కలిగిన ఆడపిల్లలకు సెర్వికల్ క్యాన్సర్‌ను నివారిం చే హెచ్.పి.వి వాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు హెచ్ .పి.వి టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, భవిష్యత్తులో మహిళలను తీవ్రంగా ప్రభావితం చేసే సెర్వికల్ క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించడంలో ఈ టీకా ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. చిన్న వయస్సులోనే ఈ టీకా వేయించడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను ముందుగానే నివారించవచ్చని పేర్కొన్నారు .బాలికల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధా న్యత ఇస్తోందని చెప్పారు. బాలికల ఆరోగ్యం బాగుంటేనే భవిష్యత్ సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, అందుకే ప్రభుత్వం ఈ తరహా కార్యక్రమాలను చేపడుతోందని వివరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ టీకా వేయించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో తాడివలస పి.హెచ్.సి డాక్టర్ నవీన్ , కింతలి పి.హెచ్.వి డాక్టర్ శివ శంకర్ ,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ,జిల్లా ప్రధాన కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి,ఏ.ఏం.సి మాజీ ఛైర్మెన్ అన్నెపు రాము,గోరింట సర్పంచ్ ప్రతినిధి చింతాడ వాసుదేవ రావు ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు ,నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక,అనకాపల్లి శ్రీనివాస రావు , దండా రవి ,పైడి అరుణ , అనకాపల్లి అనూష , గుర్రాల సుమంత్,పి. ఏ.సి.ఎస్ డైరెక్టర్లు దుంపల సత్యం , కింజరాపు వెంకట రమణ , ఆశావర్కర్లు , ఏ. ఎన్ ఎం లు పాల్గొన్నారు.



# ఆళ్ళగడ్డలో ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆళ్ళగడ్డ మర్చి 14(జి. మధుసూదనరెడ్డి. రిపోర్టరు ):** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగ ఆళ్ళగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మల్లయ్య గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆఫీస్ నందు జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మైలేరి మల్లయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రజా పార్టీగా ఎదిగిందన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం, పారదర్శక రాజకీయాల కోసం జనసేన పార్టీ స్థాపించబడిందని ఆయన పేర్కొన్నారు. పార్టీ స్థాపన నుంచి ఇప్పటి వరకు జరిగిన పలు సంఘటనలను గుర్తు చేస్తూ, కార్యకర్తల అంకితభావం వల్లే పార్టీ బలంగా నిలబడిందని తెలిపారు.మార్చి 14వ తేదీ జనసైనికులకు, వీర మహిళలకు పండుగ రోజు అని ఆయన అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా కేంద్రాలు, నగరాలు, మండల కేంద్రాలు, హడల కేంద్రాలు మరియు పంచాయతీల్లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలోనే 2024 సార్వత్రిక ఎన్నికల్లో 100% స్ట్రైక్ లేట్ తో విజయం సాధించిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని



పేర్కొన్నారు.ఈ సందర్భంగా అభిమానుల సమక్షంలో కేక్ కట్, అన్నా క్యాంటీన్ నందు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జనసేన పార్టీ ప్రత్యేకత అని అన్నారు. ఆళ్ళగడ్డలో జనసేన పార్టీ భవిష్యత్తులో మరింత బలంగా ఎదిగి ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన




నాయకులు షేక్ జమాల్ బాషా, వేముల కోటి, పశువుల నరేంద్ర యాదవ్, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, దేవా ఆంజనేయులు, కొండపేట వీరయ్య, మైలారు శ్రీరాములు, బ్రహ్మేంద్ర కుమార్, గాంతి సుబ్బయ్య, రమణాచారి, బావికాడి గుర్రప్ప, ఆవుల జగదీష్, పోల రమేష్, జింక వెంకట స్వామి, రాటాల ప్రసాద్, ఆకుల నడిపి వెంకటసుబ్బయ్య, మెగా చైతన్య, దుర్వేసుల ప్రతాప్, సూర నరసింహులు, మంగమ్మగారి ప్రసాద్, మైలారు శ్రీనివాసులు, దేవ శ్రీనివాసులు, సత్యరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఐ ఆర్ కాపీని ఆన్‌లైన్‌లో ఉచితంగా పొందడం ఎలా?

పోలీసులు ఇవ్వకపోతే ఏం చేయాలి?



**మార్చి 14: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్:** ఏదైనా నేరం జరిగినప్పుడు లేదా మీపై కేసు నమోదైనప్పుడు, ఆ కేసు వివరాలు తెలుసుకోవడానికి ప్రాథమిక ఆధారమే FIR. చాలా మందికి పోలీసులు FIR కాపీ ఇవ్వడానికి నిరాకరిస్తుంటారు, కానీ అది మీ ప్రాథమిక హక్కు.

**వాస్తవాలు (The Facts):** ఉచితంగా పొందే హక్కు: సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం (Youth Threshold Association Case), FIR నమోదైన 24 గంటల లోపు దానిని సంబంధిత పోలీస్ స్టేషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. బాధితులకు దీనిని ఉచితంగా అందించాలి.

**పబ్లిక్ డాక్యుమెంట్:** FIR అనేది ఒక పబ్లిక్ డాక్యుమెంట్. నిందితుడు లేదా బాధితుడు ఎవరైనా దీనిని పొందే అధికారం కలిగి ఉంటారు.మినహాయింపులు: తీవ్రమైన ఉగ్రవాద కేసులు లేదా లైంగిక వేధింపుల (POCSO) కేసుల్లో గోప్యత నిమిత్తం ఆన్‌లైన్‌లో పెట్టకపోవచ్చు.

**మీరు చేయాల్సినవి (The Solution):** ఆన్‌లైన్ డౌన్‌లోడ్: తెలంగాణ (?లేదా ఆంధ్రప్రదేశ్ అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లోకి వెళ్లి, మీ జిల్లా మరియు పోలీస్ స్టేషన్ పేరు ఎంచుకుని ఎఫ్ ఐ ఆర్ నంబర్ ద్వారా నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**స్టేషన్‌లో నిరాకరిస్తే:** ఒకవేళ స్టేషన్‌లో రిజిస్టర్డ్ పోస్ట్: పోలీసులు మీ ఫిర్యాదు తీసుకోకపోతే, మీ ఫిర్యాదును రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఎస్పీ ఆఫీస్‌కు పంపండి. దీనిని Section 173(3) of BNSS (గతంలో 154(3) జతీూజ) కింద పరిగణిస్తారు.

**మెజిస్ట్రేట్ ద్వారా:** పోలీసులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకపోతే, మీరు మీ అడ్వకేట్ ద్వారా కోర్టులో ప్రైవేట్ కంప్లైంట్ (దీచీూ 175) వేయవచ్చు. అప్పుడు కోర్టు పోలీసులను ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని ఆదేశిస్తుంది.న్యాయ సలహాలు – అవగాహన కోసం మాత్రమే...

# ఆళ్లగడ్డ లో రోడ్డు ప్రమాదం

**ప్రజాజ్యోతి మర్చి 14(జి. మధుసూదనరెడ్డి ) :** ఆళ్లగడ్డ లో శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన మహబూబ్ బాషా మృతి చెందాడు. చేపల వృత్తి చేసుకొనే మహబూబ్ బాషా తన భార్య తో కలసి టీ వి స్ ఎక్సల్ వాహనం పై మైదాకూరు సంతకు వెళుతుండగా హై వే పైకి రాగా నంద్యాల నుంచి కడప వైపు వెళ్లే బొలెరో వాహనం డి కొట్టింది.తీవ్రంగా గాయాలు కావడం తో ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మహబూబ్ బాషా మృతి చెందాడు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు

# నూతన వధూ-వరులను ఆశీర్వదించిన కాటసాని జయమ్మ



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్ఛి 14 :** బనగానపల్లె పట్టణం ధనలక్ష్మి కళ్యాణమండపం నందు యాగంటి దేవస్థానం అర్చకులు టంగుటూరు చంద్రశేఖర శర్మ గారి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి సతీమణి కాటసాని జయమ్మ గారు వైసీపీ నాయకులు పాల్గోన్నారు

# వన్ టౌన్ పోలీసుల ఫుట్ పెట్రోలింగ్!



**మార్చి 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన వన్ టౌన్ సి.ఐ వెంకట కొండారెడ్డి అలాగే సిబ్బంది. ప్రొద్దుటూరు వన్ టౌన్ టౌన్ పరిధిలోని గాంధీ రోడ్డు లో ప్రొద్దుటూరు వన్ టౌన్ సి.ఐ వెంకట కొండారెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.రోడ్డును ఆక్రమించిన దుకాణదారులు, తోపుడు బండ్ల వారికి పలు సూచనలు చేసి షాపింగ్ కు వచ్చే ప్రజలకు ట్రాఫిక్ అడ్డంకులు లేకుండా సాఫీగా సాగేందుకు చర్యలు చేపట్టారు. రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని ప్రొద్దుటూరు వన్ టౌన్ సి.ఐ షాపుల నిర్వాహకులను హెచ్చరించారు. నిర్ణీత ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేసుకునేలా వినియోగదారులకు తెలియచేయాలని షాపుల నిర్వాహకులకు సి.ఐ సూచించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 14 (ప్రజా జ్యోతి) :** బద్వేలు పట్టణంలోని ఫాతిమా మస్జిద్‌లో కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు అమీర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో సామరస్యాన్ని కాపాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఓబుళాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్,పోరుమామిళ్ళ మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్, ఓబుల్ రెడ్డి రమణ రెడ్డి, ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య, బాదిరెడ్డి వీర రెడ్డి, మున్సిపాలిటీ మాజీ పట్టణ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, పాలకొండ రాజశేఖర్ రెడ్డి, అశోక్ కుమార్ రాజు, సాంబశివారెడ్డి, సుబ్బరాయుడు. కృష్ణ యాదవ్, ప్రహ్లాదు రెడ్డి, బాలిరెడ్డి, కల్లూరి దుగ్గిరెడ్డి, మాచుపల్లి కృష్ణారెడ్డి, తో పాటు పలువురు టిడిపి నాయకులు,స్థానిక ముస్లిం సోదరులు, మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత...!



**జి.కొండూరు:( మార్చి 14,ప్రజా జ్యోతి రిపోర్టర్ :** భట్టిప్రోలు నాగేశ్వరరావు):మైలవరం నియోజకవర్గం శాసన సభ్యులు వసంత శనివారం కంతేటి వారి వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్నారు. కంతేటి దుర్గాప్రసాదు, వరలక్ష్మి ద్వితీయ కుమార్తె నిశ్చితార్థ వేడుకలు చందర్లపాడులోని తునికిపాటి కళ్యాణమండపంలో శనివారం జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కాబోయే నూతన వధూవరులు చంద్రిక, వంశీకృష్ణ గార్లను ఆశీర్వదించి, వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో జనసేన పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుంది

– బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా రూ. లక్ష అందజేత



**లావేరు , ప్రజాజ్యోతి న్యూస్::** పొందూరు మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన పిసిని రామారావు ఆమె వ్యక్తి ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో ఆ కుటుంబంలో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతుండటంతో జనసేన నాయకులు ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొరికాన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం డెవలప్మెంట్ అథారిటీ ( సుడా ) చైర్మెన్ కొరికాన రవికుమార్ సహకారంతో లక్ష రూపాయల ఆర్థిక చెక్కును అందజేశారు. బాధిత కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి సహాయం అందించడంలో జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ఎంతగానో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ , శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి చిన్నం నాయుడు , జిల్లా కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు , జిల్లా తూర్పు కాపు కార్యదర్శి గారా బాబురావు , జమానా అప్పలనాయుడు పాల్గొన్నారు.

# అమెరికాలో తెలుగుదేశం జెండాన్ని సగర్వంగా ఎగరవేసి తెలుగుజాతి నాడిని చాటి చెప్పిన వ్యక్తి కోమటి జయరాం...!!

ఎమ్మెల్యే వసంత...!!

**జి.కొండూరు:( మార్చి 14,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ శనివారం ప్రవాస భారతీయులు కోమటి జయరాం ఆత్మీయ సత్కారంలో పాల్గొన్నారు.ఉత్తర అమెరికా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి పదవిలో నియమితులైన కోమటి జయరాం ఆత్మీయ సత్కారం కార్యక్రమం మురళి రిసార్ట్స్, పోరంకి, విజయవాడలో జరగగా,ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే వసంత కోమటి జయరాం కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అమెరికాలో




తెలుగుదేశం పతాకాన్ని సగర్వంగా ఎగురవేసి తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడానికి దశాబ్దాలుగా కృషి చేస్తున్న తెలుగు వెలుగుల మేటి కోమటి జయరామ్ అన్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఉత్తర అమెరికాలో తెలుగు వారి సంక్షేమానికి మరింత పాటుపడగలరని ఆకాంక్షించారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్. జె దొర కన్నుమూత

– చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన దొర

– తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కళింగ ఐక్య వేదిక సభ్యులు

**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** కళింగ కలింగవేదిక కన్నీరు పెట్టింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హనుమంతు జగన్నాథ దొర ( హెచ్.జే దొర ) హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం కన్నుమూశారు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన హైదరాబాదలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం నాడు తుదిశ్వాస విడిచారు. ఈయన మృత్యువార్త విన్న కళింగ వేదిక సభ్యులు మాజీ స్పీకర్ ,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ , వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) ,రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ( లక్ష్మణ రావు),, , పప్పల రమేష్, జిల్లా పరిషత్ చైర్మెన్ విజయ ,మాజీ మంత్రి కిల్లి కృపారాణి ,విజయనగరం పార్లమెంట్ పరిశీలకులు కిల్లి



వెంకట సత్యన్నారాయణ, పేరాడ తిలక్,దుప్పల వెంకట రావు ,చింతాడ రామ్మోహన్ తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కోటబొమ్మాళి మండలం జర్జంగి లో పుట్టి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన హెచ్. జె దొర పోలీసు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వివిధ హోదాల్లో సేవలందించారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.. జిల్లా పోలీసు అధికారి హోదాలో పనిచేసిన సమయంలో ప్రజలకు దగ్గరగా ఉండే పోలీసింగ్ విధానాన్ని అమలు చేసి మంచి పేరు సంపాదించార న్నారు. ప్రజల సమస్యలను నేరుగా వినడం, నేరాల నియంత్రణలో కఠిన చర్యలు తీసుకోవడం, పోలీసు వ్యవస్థలో క్రమశిక్షణ పెంపొందించడం వంటి అంశాల్లో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు.తన సేవా కాలంలో ఇంటెలిజెన్స్ విభాగం సహా అనేక కీలక బాధ్యతలు నిర్వహించిన దొర పరిపాలనా నైపుణ్యంతో ఉన్న అధికారిగా , రాష్ట్ర భద్రత, సమాచార సేకరణ, నేర నియంత్రణ వంటి అంశాల్లో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు.డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తరువాత పోలీసు వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు పలు చర్యలు చేపట్టడం అతని క్రమశిక్షణ, పారదర్శకత, నిష్పక్షపాత విధానాలను ప్రోత్సహిస్తూ పోలీసు శాఖ పనితీరును మెరుగుపరచడానికి కృషి చేశారన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయన ప్రజా సేవకు దూరం కాలేదన్నారు. కళింగ సమాజంలో ఎంతోమందికి మార్గదర్శ కుడిగా నిలిచిన మహామనిషిని కోల్పోవడం తీరని లోటని ,ప్రజా సేవకు అంకితమైన ఆయన జీవితం ఆంధ్రప్రదేశ్ పోలీసు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొ న్నారు.అతని వ్యక్తిత్వం ఎప్పటికీ మరువలేనివని పేర్కొంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మత సామరస్యతను చాటే రంజాన్..ఎమ్మెల్యే వసంత...!!!





**జి.కొండూరు:( మార్చి 14,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ కొండపల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. మత సామరస్యతను చాటేది రంజాన్ పండుగ అన్నారు. శుభప్రదమైన రంజాన్ పవిత్ర మాసంలో ఇస్లాం విధిగా వేకువజాముకు ముందే ఉపవాస దీక్ష చేపడతారు. ప్రవక్త మొహమ్మద్ ఆచరణను పాటించి నియమ నిబద్ధతగా అల్లాహ్ ను ఆరాధించి దీక్షను విరమించే సమయమే ఇఫ్తార్ సమయం. రోజా సమయానికి అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం నాటి ఉపవాస దీక్షను విరమింప చేశారు. ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు. వారితో కలిసి ఇఫ్తార్ విందును స్వీకరించారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో ట్రాఫిక్ సమస్యలపై మునిసిపల్ కమిషనర్ ప్రత్యక్ష పరిశీలన



**మార్చ్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** పట్టణంలో ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న కొన్ని రహదారి డివైడర్ల సమస్యపై మునిసిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి విజ్ఞప్తి మేరకు ఈ పరిశీలన చేపట్టారు. హోమస్ పేట మరియు గాంధీరోడ్ మధ్య గాంధీ విగ్రహం వద్ద, అలాగే శ్రీరాములపేట మరియు గాంధీరోడ్ మధ్య డాక్టర్ ప్రసాద రెడ్డి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన డివైడర్లు వలన ప్రయాణీకుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయని ఆయన కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో మునిసిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి సంబంధిత ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలించి పరిస్థితిని అవగాహన చేసుకున్నారు. అనంతరం టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు మున్సిపల్ సమావేశంలో ఈ సమస్యపై చర్చించి, అందరి ఆమోదంతో సరైన పరిష్కారం తీసుకువస్తామని తెలిపారు. డివైడర్ల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అలాగే ఆ ప్రాంతాలలో రాకపోకలు సురక్షితంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మునిసిపల్ కమిషనర్‌ను కోరారు. ప్రజల సౌకర్యం మరియు రహదారి భద్రత దృష్ట్యా తగిన చర్యలు తీసుకుంటామని మునిసిపల్ కమీషనర్ హామీ ఇచ్చారు.

# 2024-25 ఉపాధి పనుల నాణ్యతాప్రమానాలు తనిఖీలు!..

ఏ.పి.ఓ,రెడ్డిబాబు!..




వి.ఆర్.పురం,మార్చి14(ప్రజాజ్యోతి)2024,నుండి 25,సంత్సరం వరకు ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనుల నాణ్యతాప్రమానాలు,ప్రతీగ్రామంలోతనిఖీలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించామని ఏ.పి.ఓ,ఎం రెడ్డిబాబు,వివరించారు.శనివారం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశామని, చెప్పారు. వరరామచంద్రాపురం మండలంలో మహాత్మాగాంధీ జాతీయఉపాధిపథకం 17 వ విడత సామాజిక తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు. పనుల ఆవశ్యకత,నాణ్యత ప్రమాణాలు,తదితర వివరాలపై తనిఖీ జరుగుతుందన్నారు.ఈ తనిఖీల్లో డి.ఆర్.పి,జయప్రకాష్, ప్రసాద్,ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారని సూచించారు.

# జెట్టి వారి నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న భార్గవ్ రామ్ సతీమణి భూమా అఖిలప్రియ దంపతులు..



**చాగలమర్రి , మార్చి 14( ప్రజాజ్యోతి న్యూస్ ) ;**నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో జెట్టి వారి నిశ్చితార్థ వేడుకలు అంగరంగ వైభవంగా సుభాషిణి రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేశారు.దాదాపుగా 1000 మందికి పైగా నిశ్చితార్థ వేడుకకు హాజరు అయ్యారు. చైతన్య కుమార్ అలైక్య నిశ్చితార్థ వేడుకకు ఆళ్ళగడ్డ నియోజకవర్గం యంఎల్ఎ భూమా అఖిలప్రియ,భార్గవ్ రామ్ దంపతులు హాజరయ్యి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు , జెట్టి బాలుడు , జెట్టి ప్రసాద్ , జెట్టి సుధాకర్ , జెట్టి సురేష్ ,జెట్టి కుమార్ , జెట్టి సాయి , జెట్టి కుటుంబసభ్యులు , పార్లమెంట్ బిసి సంఘం సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు , కొలిమి హుస్సేన్ వలి , మౌలాలి , హనీఫ్ , కామిశెట్టి రమేష్ , కామిశెట్టి మధు ,బారిక్ చామల్ , రాజేంద్ర , సయ్యద్ బషీర్ , ఖాదర్ , మోహన్ , అశ్రఫ్ , గాంధీ , జాన్న బాషా , నవీన్ , సురేంద్ర , తదితరులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యం.. గిరిజన మహిళ అపురూప త్యాగం!

**కలల సాకారంగా వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం**

**రూ. 5 లక్షల సొంత నిధులతో భక్తి చాటుకున్న పూనెం రాములమ్మ**

**వైభవంగా శ్రీవారి ప్రథమ వార్షికోత్సవం.. అన్న ప్రసాదాల కార్యక్రమం**

**ఎటపాక, మార్చి 14 (ప్రజాజ్యోతి):** కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిపై ఆ గిరిజన మహిళ చూపిన అచంచలమైన భక్తికి ఆ గ్రామం పులకించిపోయింది. తన కష్టార్జితాన్ని దైవ కార్యానికి ధారపోసి, కొండ కోనల మధ్య స్వామివారికి ఆలయాన్ని నిర్మించి ఆధ్యాత్మికతను చాటిందామె. పోలవరం జిల్లా ఎటపాక మండలం పిచుకులపాడు పంచాయతీ పరిధిలోని గుండువారిగూడెం గ్రామంలో పూనెం రాములమ్మ అనే గిరిజన మహిళ చేసిన కృషి ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది.

**స్వామి ఆదేశం.. సంకల్ప సిద్ధి:** తనకు స్వప్నంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి దర్శనమిచ్చి, గ్రామానికి తూర్పు--ఈశాన్య దిశలో చెరువు, కొండ సమీపంలో దేవాలయం నిర్మించాలని ఆదేశించినట్లు రాములమ్మ పేర్కొన్నారు. స్వామివారి ఆదేశాన్ని శిరసావహించిన ఆమె, గత నాలుగు సంవత్సరాలుగా తాను కష్టపడి కూడబెట్టిన మూడు లక్షల రూపాయల పొదుపు నిధులకు తోడు, మరో రెండు లక్షల రూపాయలు స్వయంగా సమకూర్చుకుని, మొత్తం ఐదు లక్షల రూపాయలతో సుందరమైన ఆలయాన్ని నిర్మించారు.



**అండగా నిలిచిన ధర్మ సంస్థలు:** రాములమ్మ భక్తిని గుర్తించిన సమరసత సేవా ఫౌండేషన్ మండల కమిటీ సభ్యులు ఆలయాన్ని సందర్శించి ప్రశంసించారు. వన వాసి ధర్మ రక్షా సమితి రాజమండ్రి శాఖ వారు స్వామి వారి మూలవిరాట్ విగ్రహాన్ని కానుకగా అందజేయగా, శాస్త్రోక్తంగా ప్రతిష్టాపన మహోత్సవం జరిగింది.

**వైభవంగా కల్యాణ మహోత్సవం:** శనివారం ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గుండువారిగూడెంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల కోసం రాములమ్మ ఈ ఏడాది కూడా తన పొలాన్ని కౌలుకు ఇచ్చి వచ్చిన సుమారు రూ. 50 వేల నగదును ఖర్చు చేసి ఉత్సవాలను జరిపించడం విశేషం. భారీగా విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాల కార్యక్రమం నిర్వహించారు. గిరిజన పల్లెలో "గోవింద.. గోవింద" నామస్మరణ మారుమోగింది. సామాన్య మహిళ అయిన రాములమ్మ ఇంతటి సాహసోపేతమైన, భక్తితో కూడిన నిర్ణయం తీసుకోవడం పట్ల గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా వైద్యాధికారులు

**చింతకొమ్మదిన్నె । ప్రజాజ్యోతి ప్రతినిధి శ్రీరామ్ :** మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ చర్యలలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు, ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) కారణంగా మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, మలద్వారం క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నదని తెలిపారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో ప్రభుత్వం హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. వ్యాక్సిన్ ధర అధికంగా ఉండటంతో ప్రారంభ దశలో 14 సంవత్సరాల బాలికలకు ఈ టీకా అందిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో ప్రతి బాలికకు 14 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి ఈ వ్యాక్సిన్ అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. అయితే బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడానికి తల్లిదండ్రుల అనుమతి పత్రం తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మహిళల్లో



గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉపయోగకరమని, ప్రజలు తప్పకుండా ఈ టీకాను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, దృశ్య శ్రవణ మాధ్యమాలు, విలేకరులు, మత పెద్దలు మరియు సామాజిక బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంపై కొందరిలో అపోహలు ఉన్నాయని, అలాంటి వారు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. డాక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు డాక్టర్ సునీత మాట్లాడుతూ వ్యాక్సిన్‌ల ద్వారా అనేక ప్రాణాంతక వ్యాధులను నివారించగలుగుతున్నామని తెలిపారు. పెద్దమ్మవారు (స్మాల్‌పాక్స్) వ్యాధిని వ్యాక్సిన్ సహాయంతో ప్రపంచం నుంచి నిర్మూలించగలిగామని, పోలియో, ధనుర్వాతం వంటి వ్యాధులను కూడా పూర్తిగా నిర్మూలించే దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. కుక్కకాటు వల్ల వచ్చే రేబిస్ వ్యాధి నుండి కూడా టీకాల ద్వారా రక్షణ పొందుతున్నామని పేర్కొన్నారు. అలాగే క్షయవ్యాధి, తట్టు, కోరింత దగ్గు వంటి వ్యాధులను కూడా టీకాల ద్వారా నివారించవచ్చని వివరించారు. హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ వల్ల వచ్చే క్యాన్సర్ నివారణకు కూడా వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 19,154 మంది 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, కార్యక్రమం ప్రారంభమైన రెండురోజులలోనే దాదాపు 2,159 మంది బాలికలకు టీకాలు ఇచ్చామని చెప్పారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఆరోగ్య సిబ్బంది సహకారంతో ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సునీత, ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్య పర్యవేక్షకులు, సామాజిక ఆరోగ్య అధికారులు, ఆరోగ్య సహాయకులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం 3వ విడత నిధుల విడుదల

**- రైతన్న మీకోసం -ఎమ్మెల్యే బీవీ**

**ఎమ్మిగనూరుమార్చ్ 14 (ప్రజా జ్యోతి ):** గోనెగండ్ల మండల పరిధిలోని ఒంటెదుదిన్నె గ్రామంలో నిర్వహించిన -పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 22వ విడత మరియు అన్నదాత సుఖీభవ పథకం 3వ విడత నిధుల విడుదల -- రైతన్న మీకోసం - కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మొదటగా గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ మౌలాలి తాత మరియు మిన్నల్ల తాత దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామంలోని రచ్చబండ వద్ద రైతులు మరియు గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు విడతల వారీగా నిధులు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే రెండు విడతల్లో సుమారు ?6,309 కోట్లు రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల బ్యాంకు



ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఇప్పుడు మూడవ విడతగా ?6,000 విడుదల చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ?14,000 అన్నదాత సుఖీభవ మరియు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ?6,000 పీఎం కిసాన్ నిధులతో కలిపి ప్రతి రైతుకు మొత్తం ?20,000 ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 38,318 మంది రైతులకు ?21.97 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే సమాజం సుభిక్షంగా ఉంటుందని, రైతు సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు చరిత్రలో నిలవలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు వారిని 11 స్థానాలకే పరిమితం చేశారని విమర్శించారు. అనంతరం గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, సంక్షేమ పథకాల అమలు, రహదారులు మరియు డ్రైనేజ్ సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తరువాత పార్టీ కార్యకర్తలతో సమావేశమై రైతున్న - మీకోసం- కార్యక్రమాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అందరూ సమన్వయంతో కలిసి పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్లు, వ్యవసాయ శాఖ ఏడీ, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది, పార్టీ మండల కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం

**పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ స్తూపాన్ని ఆవిష్కరించిన ప్రధాన కార్యదర్శి మేచినేని, సంజయ్**

**డొక్కా సీతమ్మ పేరు మీద చలివేంద్రం ఏర్పాటు**

**వేలేరుపాడు : 14 మార్చి వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ ) :** జనసేన పార్టీ పదమూడవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భూదేవిపేట లో వేలేరుపాడు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మేచినేని, సంజయ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి, మొదట జనసేన పార్టీ స్తూపం మరియు జండా ఆవిష్కరణ కార్యక్రమం కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది, అనంతరం జనసైనికులు మధ్యన కేక్ కటింగ్ చేసి అభిమానులకు, కార్యకర్తలకు పంచడం జరిగింది, ఏఐటీయూసీ ఆటో కార్మికుల సమక్షంలో డొక్కా సీతమ్మ చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి సంజయ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించిన దగ్గర నుండి ఎన్నో



ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు అన్నారు, కానీ ఆఖరికి తాను అనుకున్న దాన్ని సాధించారాని, 2024 ఎన్నికల్లో వందకు వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించి చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు, మనం కూడా ఇదే విధంగా పాటు పడాలని పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లో నడుస్తూ పార్టీ ని, రాష్ట్రాన్ని దేశం లోనే ప్రథమ స్థానానికి తీసుకు వెళ్లేలా కృషి చేయాలన్నారు, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రజల కష్టాలు అన్నీ మాయం అయ్యాయి అని, డిప్యూటీ సీఎం పదవి అంటే ఆభరణంగా కొంతమంది నాయకులు భావించేవారని కానీ పవన్కళ్యాణ్ దాన్ని భాద్యతగా, సేవగా పరిగణిస్తూ నిత్యం ప్రజలతో మమేకం అయ్యి వారి కష్ట సుఖాలు తెలుసు కుని తీరుస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు,పార్టీ ఆవిర్భవించి 13 సంవత్సరాలు అయిన సందర్భంగా వేలేరుపాడులోనే మొదటి జనసేన స్తూపాన్ని ఆవిష్కరించడం చాలా ఆనందానిచ్చిందన్నారు, అనంతరం రవీంద్ర మాట్లాడుతూ చలి వేంద్రానికి తన వంతు సహాయంగా ఐదు వేల రూపాయలను ప్రధాన కార్యదర్శి సంజయ్ కి అందచేశారు, ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు బద్దుల, శివరామ్ ప్రసాద్, భాను,ఊటుకూరి, రవీంద్ర,వంశీ, చంటి, వెంకటేశ్వర్లు, వీరాస్వామి, సాయి, కిరణ్, వెంకన్న, వినోద్, శంకర్, గణేష్,ఏఐటీయూసీ, సీఐటీయూసీ ఆటో యూనియన్ ప్రెసిడెంట్లు కే, శ్రీను, రమేష్, నరేష్, జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరానగర్‌లో నడివీధి గంగమ్మ తల్లి జాతర





**చింతకొమ్మదిన్నె, ప్రజాజ్యోతి -- శ్రీరామ్ :** చింతకొమ్మదిన్నె మండలంలోని ఇందిరానగర్‌లో గత 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ నడివీధి గంగమ్మ తల్లి జాతర శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇందిరానగర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బారెడ్డి ఆహ్వానం మేరకు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మరియు పార్టీ నాయకులు ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రజలపై అమ్మవారి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే చైతన్య రెడ్డి స్వయంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సొసైటీ బ్యాంకు చైర్మన్ గంధం మోహన్ బాబు, మండలంలోని 16వ వార్డు ఇంచార్జి శంకర్ నాయక్, ఇందిరానగర్ ఇంచార్జి సుబ్బా రెడ్డి, గోపాల్ రెడ్డి, ఐటిడిపి కన్వీనర్ బిట్టి ఆది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం.

**ఎంఈఓ వెంకటేశ్వర్లు**



**చింతూరు.మార్చి 14ప్రజాజ్యోతి :** చింతూరు మండలంలో సోమవారం నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని మండల విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ సెంటర్లు నాలుగు, ఓపెన్ సెంటర్లు రెండు కలిపి మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలలో ఈనెల 16వ తేదీ సోమవారం ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించబడునని పేర్కొన్నారు, రెగ్యులర్ విద్యార్థులు 623 మంది వన్స్ ఫెయిల్ (ప్రైవేట్) విద్యార్థులు 17 మంది ఓపెన్ విద్యార్థులు, 152 మంది మొత్తం, 812 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు, అన్ని పరీక్ష కేంద్రాలలో సౌకర్యాలు కల్పించడం జరిగింది, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి పరీక్షా కేంద్రాలలో జిల్లా కలెక్టర్ ద్వారా స్పెషల్ ఆఫీసర్స్ ని నియమించడం జరిగిందన్నారు , విద్యార్థులందరూ అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని మండల విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# కేజీబీవి లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**చింతూరు మార్చి 14.ప్రజాజ్యోతి :** పోలవరం జిల్లా చింతూరు మండల కేంద్రం లోని కేజీబీవి పాఠశాల, కళాశాల నందు 6 వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయిందని పాఠశాల ప్రిన్సిపాల్ డి. రమాదేవి ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి లో 40సీట్లకు, అలాగే ఇంటర్ మొదటి సంవత్సరానికి గాను 40 సీట్లకు గాను విద్యార్థినుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆన్లైన్, ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ దరఖాస్తులను మార్చి 12 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు స్వీకరిస్తామని తెలిపారు. కావున ఆసక్తి గల విద్యార్థినిలు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు..

# నీరు తాగేందుకు వచ్చి..తెలుగు గంగ కాలువలో చిక్కుకున్న కృష్ణ జింక..



**ఆళ్లగడ్డ మార్చి 14 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం అహోబిలం తెలుగు గంగ ప్రాజెక్ట్ కాలువలో శనివారం కృష్ణ జింక నీటి ప్రవాహంలో చిక్కుకుంది.ఆళ్లగడ్డ నుండి అహోబిలం కి వెళ్లే దారిలో దుర్గమ్మ గుడి ఉన్న కాలువలో సమీప నల్లమల అడవి నుంచి జింక దాహం తీర్చుకునేందుకు వచ్చి నీరు తాగే క్రమంలో కాలువలో పడిపోయింది. దారిన వెళ్ళే యాత్రికులు, ప్రజలు దీనిని తమ వీడియోలలో బంధించారు. స్థానికులు ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడం జరిగింది.

# సోదర భావానికి ప్రతిక రంజాన్ మాసం...

**---- మర్కత్ మసీదు చైర్మన్ ఖాజా మొయిద్దీన్ ...**



**శిరివెళ్ళ మార్చి 14 ప్రజా జ్యోతి న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసానికి సోదర భావానికి ప్రతిరూపమని బోయలకుంట్ల మర్కస్ మసీద్ చైర్మన్ ఖాజా మొద్దిన్ తెలిపారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ బోయిలకుంట్ల గ్రామంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు తర్వాత పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రేమ, కరుణ, శాంతి, సహనం లాంటి ఆచరణలు ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఉంటాయన్నారు. సమాజంలోని ప్రతి ముస్లిం ఎంతో నియమనీష్టాలతో ఉపవాస దీక్షలు పాటిస్తూ, ఆధ్యాత్మిక చింతనతో 30 రోజులు కటోర దీక్షలు పాటించడం స్ఫూర్తి దయా కాయమన్నారు. ముస్లిం సమాజ పత్రానికి పవిత్ర రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఇది సమాజంలో బీద సాధన పట్ల సానుభూతి వహించాలని నిర్దేశిస్తున్నదని తెలిపి అందరికీ ముందస్తుగా మరొకసారి మర్కస్ మసీద్ చైర్మన్ ఖాజా మొయిద్దీన్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు నిర్వాహకులకు మసీదులకు చైర్మన్ లకు ముస్లిం సోదరి సోదరీమణులు అభినందనలు తెలిపారు.

# కార్ల్ మార్క్స్ 143వ వర్ధంతి వేడుకలు నిర్వహించిన సిపిఎం

**పోరాడితే పోయేదేమీలేదు బానిస సంకెళ్లు తప్పఅన్నతత్వవేత్త, మహనీయుడు కారల్ మార్క్స్**




**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి మార్చి 14 :** ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప అని నినదించిన కార్ల్ మార్క్స్ 143 వ వర్ధంతి ని బ్రహ్మంగారి మఠంలోని సుందరయ్య భవనంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూప్రపంచ కార్మిక వర్గానికి దిశానిర్దేశం చేసిన వ్యక్తి కార్ల మార్క్స్ అని ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పెట్టుబడిదారులు కలగలిపి చదివిన పుస్తకం దాస్ కాపిటల్, సామ్రాజ్యవాద దేశాలు తీవ్రంగా వ్యతిరేకించే కార్ల్ మార్స్ ని సామ్రాజ్యవాద దేశాలు ఆర్థికంగా అతలాకుతలమౌతున్న నేపథ్యంలో దాస్ కాపిటల్ గ్రంథాన్ని చదివారని అందులో పెట్టుబడిదారీ వర్గం ఎలా అంతమవుతుందో చదివి తద్వారా తమ అభివృద్ధికి ఏమైనా మార్గాలు ఉన్నాయా అని శోధించారని అటువంటి మహోన్నత వ్యక్తి కార్ల్ మార్క్స్ అనివారు కొనియాడారు. ఒక్కొక్క దేశ స్వాతంత్ర్యం కోసం ఒక్కోనాయకుడు పోరాటం నిర్వహించి జాతిపితగా ఆవిర్భ వించారని కానీ కార్మికవర్గానికి ఏకైక జాతిపిత కారల్ మార్క్స్ అని వారన్నారు. పెట్టుబడి శ్రమ విలువ కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారీ వర్గం కార్మికవర్గన్ని ఎలా దోచుకుంటుంది. పేద దేశాలను సామ్రాజ్యవాద దేశాలు ఎలా తమ గుప్పిట్లో పెట్టుకుంటాయి అనేక అంశాలు 185 సంవత్సరాల క్రితమే ఆయన రచనల ద్వారా ప్రపంచానికి తెలియజేశారన్నారు. ప్రపంచంలో పెట్టుబడిదారి వర్గాన్ని కూల్చి కార్మికవర్గం రాజ్యాధికారం ఎలా సాధించాలో ఆయన ఎప్పుడో సూచించారని నేడు కార్మిక వర్గం ఆయన చూపిన బాటలోనే నడుస్తున్నాయని వారన్నారు. లెనిన్, స్టాల

# విద్యుత్ సరఫరా లో కోతలు ఇబ్బంది పడుతున్న మండల ప్రజలు....



**కంబదూరు మార్చి 14(ప్రజా జ్యోతి) న్యూస్ :** వ్యవసాయ రంగానికి రోజుకు షిఫ్ట్ ల వారిగా పగలు ఒరాత్రి వేళల్లో 7 గంటల ప్రకారం 3 ఫేస్ కరెంట్ సరఫరా చేస్తామన్నది ప్రభుత్వం హామీ.ఐతే ఒక రెండు రోజుల నుండి మెయింటెన్స్ పేరుతో విద్యుత్ సరఫరాలో కోతలు మొదలు అయ్యాయి కంబదూరు మండలంలో.పగలు 4 గంటలు , రాత్రి పూట 3 గంటలు 3 జూష్టుంవ కరెంట్ ను షెడ్యూల్ ప్రకారం వదులుతున్నట్లు వాట్సాప్ గ్రూప్ లో ఆడియో ఎంస్త్ర పంపుతున్నారు.అంతవరకు భాగానే ఉంది..కానీ ఆ ఆడియో ఎంస్త్ర ప్రకారం వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా కావడం లేదని రైతులు తెలిపారు.ఈరోజు (శనివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటలైనా సింగిల్ ఫేస్ కానీ ,3 ఫేస్ కానీ కరెంట్ సప్లై లేకపోవడం తో ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యారు..మండుటెండ వేసవి లో , మెయిటెన్స్ పేరుతో విద్యుత్ కోతలు విధించడం తో ఇండ్ల లో ఉండటానికి ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు..ఓ వైపు కరెంట్ కోతలు,మరోవైపు అడుగంటుతున్న భూగర్భ జలాలు ,ఇంకోవైపు పండించిన పంటకు మార్కెట్ సదుపాయం ,గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు విల విల చెందుతున్నారు.డివిజన్ స్థాయి అధికారులు , మీూా అమిలి నేని సురేంద్ర బాబు స్పందించి కోతలు లేని నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి పెట్టిన పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన పాల్గుణ మాసం పూజా కార్యక్రమం



**గోపవరం మార్చి 14 (ప్రజా జ్యోతి న్యూస్) :** గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు పాల్గుణ మాసం ప్రారంభంతో ఐదవ చివరి శనివారం సందర్భంగా వైభవంగా హోమం అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో స్వామి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు,తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ పాల్గుణ మాసం లో స్వామివారికి అంగరంగ వైభవంగా పలు రకాల విశేష పూజలు నిర్వహించామని తెలిపారు తదుపరి శ్రీ పరాభవనామ సంవత్సరం తెలుగు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు అలాగే ప్రతి ఒకరికి మంచి ఆరోగ్యం,ఐశ్వర్యం, కలిగి అష్ట కష్టాలు తొలగి పాడి పంటలతో సుఖ సంతోష లతో ఉండాలి అని అలాగే అందరికి ఆ భగవంతునీ ఆశీర్వాదం ఉండి అలాగే స్వయంభూ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సంపూర్ణ ఆశీర్వాదం ఉండాలని తెలియజేశారు తదుపరి స్వామి వారిని దర్శించడం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది, అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కుటుంబ సభ్యులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# కూనవరంలో ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన జనసైనికులు**



**కూనవరం, మార్చి 14 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాలను చేపట్టారు.ముందుగా కోతలగుట్ట వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ బాబు చేతుల మీదుగా రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. అనంతరం కూనవరం ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర కుమార్, టౌన్ ప్రెసిడెంట్ యాలం శ్రీకాంత్, నాయకులు అరవ శ్రీను, సాయి ప్రవీణ్, నవీన్, కుచ్చులపాటి వాసు, గణేష్, కృష్ణ, అర్జున్ రావు, రవి, బుర్రయ్య, మహేష్, అజయ్ కుమార్, పాలేలి నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజల సేవ కోసం పనిచేస్తుందని, పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

# విద్యాభివృద్ధికి దాతల సాయం అవసరం

**: సూరిబాబు**

**పోడూరు జడ్పీ హైస్కూల్లో వంట, భోజన శాలలు, సైకిల్ షెడ్ల నిర్మాణానికి దాత శ్రీహరిరాజు భూమిపూజ**

**రూ. 30 లక్షల పైగా నిర్మాణ పనులకు అంచనా వ్యయం**

**గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులచే ఘన సత్కారం పొందిన తాత శ్రీహరి రాజు**

**పాలకొల్లు క్షత్రియ సంఘం అధ్యక్షులు చేకూరి సూరిబాబు**

**విద్యార్థుల ఇబ్బందుల పరిష్కార దిశగా కృషి.. దాత శ్రీహరి రాజు స్పందించి నిర్మాణానికి చర్యలు**



**పోడూరు(ప్రజాజ్యోతి),-మార్చి-14:** విద్యాభివృద్ధికి ముఖ్యంగా ప్రభుత్వ బడుల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవస రమని పాలకొల్లు క్షత్రియ సంఘం అధ్యక్షులు చేకూరి సూర్యనారాయణ రాజు (సూరిబాబు) అన్నారు. దాత ప్రముఖ పారిశ్రామికవేత్త కలిదిండి శ్రీహరి రాజు దృష్టికి కల్నల్ డీ.ఎస్ రాజు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఇబ్బందులను చేకూరి సూరిబాబు తీసుకువెళ్లగా స్పందించిన ఆయన శ్రీహరి రాజు తాత రుద్రరాజు రంగరాజు( మాస్టారు), తండ్రి కలిదిండి రాజగ్రాజు తల్లి కలిదిండి కమల జ్ఞాపకార్థం జ్ఞాపకార్థం శనివారం, వంట, భోజనశాలలు, విద్యార్థుల సైకిల్ స్టాండ్ నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ సంద ర్భంగా దాత కలిదిండి శ్రీహరిరాజు మాట్లాడుతూ దేశ అభివృ ద్ధికి విద్యావంతుల కృషి అవసరం అన్నారు. ఉన్నత విద్యుత్తు ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా విద్యాభివృద్ధితో అనేక రంగా ల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పోడూరు తన విద్యాభివృద్ధికి మొదటి బడిగా విద్యాభ్యాసాన్ని కొనసాగించారు అన్నారు. నాపై గ్రామస్తులకు ఉపాధ్యాయులకు విద్యార్థుల అభిమానం ఎంతో సంతోషాన్నిచ్చింది అన్నారు. విద్యార్థులను విద్యాభ్యాసం పేర్లు బాగోగులను ఆరా తీసి విద్యార్థులతో ఆయ న ముచ్చటించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు దాత శ్రీహరి రాజును పూలతో స్వాగతం పలికి పుష్ప కిరీటాన్ని ధరింపజేసి సాలువ, అందజేసి అత్యం త ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శెట్టి బత్తు ల సువర్ణరాజు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పట్నాల నాగే శ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి పురుషోత్తం, మాజీ స ర్పంచ్ కుసుమే మోసేను, సొసైటీ మాజీ అధ్యక్షుడు రుద్రరాజు శివాజీరాజు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పోడూరి సాయిబాబా, గ్రామ మాజీ ఉపసర్పంచి రుద్రరాజు రుద్రరాజు గణపతి కుమార్ రాజు ( జగ్రాజు ) టిడిపి గ్రామ, మండల అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు, బొంతు కాశీ విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి కుసుమే శ్రీకాంత్, నాయకులు రుద్రరాజు బంగా ర్రాజు, రుద్రరాజు గణేష్ రాజు, బండి శ్రీను, ఉపాధ్యాయులు స్టాఫ్ సెక్రటరీ పెద్దిరాజు అనంత రామన్, పి. చిరంజీవి, వేముల శారదా దేవి, వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి, వినాయక రెడ్డి, విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నూతనగూడెంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పోలవరం మండలం నూతనగూడెంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి.

**జెండా ఆవిష్కరణ:** నూతనగూడెంలోని జనసేన పార్టీ స్తూపం వద్ద పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు మిఠాయిలు పంచిపెట్టారు.

**సేవా కార్యక్రమాలు:** పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా సేవా దృక్పథంతో ఈ వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగాస్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు.వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తమ ఉదారతను చాటుకున్నారు.ఈ వేడుకల్లో మండల అధ్యక్షులు చిన్నితో పాటు వైస్ ప్రెసిడెంట్ తెలగంశెట్టి రాంప్రసాద్, సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మామిడిపల్లి స్వాతి, పాత పట్టిసీమ గ్రామ పార్టీ అధ్యక్షులు కరీబండి గనిరాజు, మండల ప్రధాన కార్యదర్శి చీకట్ల సాయి కృష్ణమూర్తి పాల్గొన్నారు.అలాగే సొసైటీ డైరెక్టర్లు మిరియాల చంటి, ఎదిరేసి వెంకట్రావు, టౌన్ ప్రెసిడెంట్ అనిశెట్టి రాధాయ్యా, జనసేన వీర మహిళ సిగిలి సీత, నాయకులు మామిడిపల్లి ప్రసాద్, బండి బాబి, కుడిదాల శ్రీను, కాప రాంబాబు, సిద్దన చిన్న రాంబాబు, జల్లేపల్లి దుర్గాప్రసాద్, సిద్దన రామకృష్ణ, మిరియాల ఆంజనేయులు, వంశి మరియు పెద్ద సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

# గ్యాస్ కొరతపై వదంతులు నమ్మవద్దు

**: జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట**

**జిల్లాలో తగిన నిల్వలు ఉన్నాయ్ -- సమస్యలు ఉంటే కలెక్టర్ కార్యాలయం కంట్రోల్ రూమ్‌కు సమాచారం**




**బాపట్ల మార్చి 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ఇటీవల అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ కొరత ఏర్పడుతుందని, ధరలు పెరుగుతున్నాయనే వదంతులు వ్యాపిస్తున్నాయని, అలాంటి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. జిల్లాలో గృహ వినియోగానికి అవసరమైన ఎల్పీజీ సిలిండర్ల సరఫరా సాధారణంగానే కొనసాగుతోందని, ఎలాంటి కొరత పరిస్థితి లేదని స్పష్టం చేశారు.శనివారం బాపట్ల కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, గ్యాస్ డీలర్లతో కలిసి జిల్లాలో గ్యాస్ నిల్వలు, సరఫరా విధానం, ధరల పరిస్థితి వంటి అంశాలపై ఆమె చర్చించారు. వినియోగదారులకు అవసరమైన మేరకు గ్యాస్ అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్యాస్ సిలిండర్ డెలివరీ తీసుకునేటప్పుడు వినియోగదారులు తప్పనిసరిగా ఓటీపీ ధృవీకరణ ద్వారా మాత్రమే స్వీకరించాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకుల పాఠశాలలు మరియు వైద్య అవసరాల కోసం కూడా సరఫరాలో ఎలాంటి అంతరాయం రాకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం లేదా అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే నిత్యావసర సరుకుల చట్టం--1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ బుకింగ్ లేదా డెలివరీకి సంబంధించిన సమస్యలు ఎదురైతే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ 94932 47765 కు సోమవారం నుండి సమాచారం ఇవ్వవచ్చని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి జమీర్ భాష, తహశీల్దార్లు, సివిల్ సప్లైస్ అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, గ్యాస్ డీలర్లు పాల్గొన్నారు.

# మాండవ్య నది బఫర్ జోన్‌లో ఉన్న అక్రమాలను తక్షణం తొలగించాలి -- సిపిఐ



**రాయచోటి మార్చి 14 ప్రజా జ్యోతి :** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోనే మాండవ్య నది పరివాహక ప్రాంతంలో ఉన్న బఫర్ జోన్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, సిపిఐ బృందం శనివారం బఫర్ జోన్ ప్రాంతాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మాండవ్యనది బఫర్ జోన్ అనేది ప్రకృతి సమతుల్యతను కాపాడటానికి, వరదల సమయంలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా ఉండటానికి ప్రభుత్వం నిర్ణయించిన ముఖ్యమైన భూభాగం. కానీ కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం ఈ ప్రాంతంలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం.ఈ అక్రమ నిర్మాణాల వల్ల నది సహజ ప్రవాహానికి ఆటంకం ఏర్పడటమే కాకుండా, భవిష్యత్తులో వరదలు వచ్చినప్పుడు సమీప గ్రామాలకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ప్రజల భద్రతను పక్కనపెట్టి అక్రమాలు చేయడం అనేది అసహనీయమని సిపిఐ పేర్కొంది.అందువల్ల సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ మరియు ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి మాండవ్య నది బఫర్ జోన్‌లో ఉన్న అన్ని అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగించాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది. అలాగే భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కూడా కోరుతోంది.ప్రజల జీవన భద్రత, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జక్కుల వెంకటేసు, కార్యవర్గ సభ్యులు బత్తల వెంకటరమణ, పి ఆంజనేయులు, కే ఓబులేసు, సిపిఐ పట్టణ నాయకులు బాబు, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీలకంఠరావుపేటలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం మార్చి 14 ప్రజా జ్యోతి :** రామాపురం మండలం నీలకంటారావుపేట లో శనివారం పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, సానుభూతి పరుల కుటుంబాలను స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. నీలకంటారావుపేటకు చెందిన వేర్వేరు ప్రమాదాలలో గాయపడిన ఖాజా హుసేన్, అక్బర్,శంషాద్,షఫీ ల నివాసాలకు ఆయన వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు. వారు త్వరితగతిన ఆరోగ్యవంతులవ్వాలని ఆయన ఆకాంక్షించారు.అలాగే చెన్నూరు అబ్దుల్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.గ్రామస్తులతో ఆయన ఆత్మీయ , ప్రేమానురాగాలతో మనేకమై అందరినీ పేరుపేరునా పలకరించారు.వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు.పార్టీని మరింత బలోపేతం చేసుకుందామని ఆయన కార్యకర్తలు,నాయకులకు సూచించారు.

# అడవికి నిప్పు, భవితకి ముప్పు



**దువ్వూరు,మార్చి14, (ప్రజా జ్యోతి )** కడప జిల్లా డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ వినీత్ కుమార్ ఐ ఎఫ్ ఎస్ ఆదేశాలు మేరకు, వనిపెంట రేంజర్ ఆఫీసర్, చలపతి నాయుడు ఆధ్వర్యంలో వనిపెంట సిబ్బంది మరియు అశోక్ కుమార్ కళాజాతర బృందం పాల్గొన్నారు.అడవికి నిప్పు, భవితకి ముప్పు కి ముప్పు అని అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ అన్వర్ హుస్సేన్ పేర్కొన్నారు. శనివారము మండల పరిధిలోని నీలాపురం గ్రామంలో అటవీ శాఖ అధికారులు అడవులలో నిప్పు పెట్టడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజర్ అన్వర్ హుస్సేన్ మాటాడుతూ అడవికి నిప్పు పెట్టడం వలన అడవులలో ఎన్నో జీవులు ఉంటాయని అవి చనిపోవడంతో పాటు పశువులకు మేత కూడా లేకుండా పోతుంది తెలిపారు. అడవులలో చెట్లు ఉండడం వలన వర్షాలు బాగా కురుస్తాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ సుచరిత, లింగారెడ్డి , సురేందర్ , సునీత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఎల్ టెక్స్‌టైల్స్ క్వార్టర్స్‌లో మెగా కార్డన్ అండ్ సెర్చ్



**బాపట్ల మార్చ్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ఎస్ఎల్, టెక్స్టైల్స్ కంపెనీ క్వార్టర్స్‌లో పోలీసులు మెగా కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్ పర్యవేక్షణలో శనివారం ఉదయం ఈ తనిఖీలు చేపట్టారు.ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య ఆధ్వర్యంలో ఇంకొల్లు, చిన్నగంజాం, కారంచేడు పోలీస్ స్టేషన్ల ఎస్.ఐలు, సర్కిల్ సిబ్బంది మరియు జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది కలిసి,ఎన్ఎస్ఎల్, టెక్స్టైల్స్ క్వార్టర్స్‌లోని సుమారు 200 ఇళ్లలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాల నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా ప్రతి ఇంటిని జల్లెడ పట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 22 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంకొల్లు ఎస్.ఐ జి. సురేష్, చిన్నగంజాం ఎస్.ఐ రమేష్, కారంచేడు ఎస్.ఐ ఖాదర్ భాషా, సర్కిల్ సిబ్బంది, జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 18 న దొర్నిపాడు లో సర్వసభ్య సమావేశం.



**దొర్నిపాడు (ప్రజాజ్యోతి మార్చి 14. టి. అఖిల్ రిపోర్టర్ ) :** ఈ నెల 18 వ తేదీ న. దొర్నిపాడు ప్రజా పరిషత్ కార్యాలయం లో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎం.పి.డి.ఓ సావిత్రి తెలిపారు. ఈ సమావేశం ఎం.పి.పి గోపవరం అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతనలో జరుగుతందని పేర్కొన్నారు. తమ శాఖలకు సంబందించిన మండల స్థాయి అధికారులు తప్పకుండ హాజరు కావాలని సూచించారు

## నీతి నిజాయితీ పరులతో 12 వసంతాలు పూర్తి చేసుకున్న జనసేన పార్టీ

పార్టీలో అవినీతికి తావులేదు.

పవన్ కళ్యాణ్ ఆశయ సిద్ధాంతం కోసమే ప్రతి జనసైనికుడు పని చేయాలి



**కూనవరం,మార్చి14( ప్రజా జ్యోతి) :** ఆంధ్రప్రదేశ్లో పార్టీ నిర్మితం అయినప్పటినుండి 12వసంతాలు ముగిఁచి 13వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా కూనవరం మండలం టేకులబోరు గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయం నందు పార్టీ జెండాను ఆవిష్కరించి,అనంతరం జనసేన కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసారు. సందర్భంగా జనసేన పార్టీ వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు మాట్లాడుతూ మండలంలో రాష్ట్రంలో అవినీతికి తావులేని రాజకీయాలు జనసేన పార్టీ చేస్తుందని, అవినీతిపరులను పార్టీలో ఉపేక్షించే పరిస్థితి లేదని,అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇది వరకే చెప్పారని, పార్టీ పేరుతో దందాలకు,వసూళ్లకు పాల్పడే వ్యక్తులను ఉపేక్షించే పరిస్థితి లేదని, రానున్న పంచాయితీ ఎలక్షన్లలో నీతి నిజాయితీగా పనిచేసే కార్యకర్తలకే పదవులు దక్కుతాయని ప్రతి ఒక్క కార్యకర్త ఆ రకంగా కష్టపడాలని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ఇంచార్జ్ టీవీఆర్



**తాళ్లపూడి ,మార్చి 14, ప్రజాజ్యోతి న్యూస్** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు చెవ్వూరి బంగారాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. యువత ముందుకు వచ్చి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు సేవ చేయడమే జనసేన పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగుబంటి బాలకృష్ణ, సిద్దా రామకృష్ణ, జనసేన పార్టీ తాళ్లపూడి మండల ప్రధాన కార్యదర్శి చెవ్వూరి రాము,ఆటపాకల సోమశేఖర్, పూలపల్లి బాలకృష్ణ , జనసైనికులు పార్టీ అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రమాదం జరిగితే గానీ పట్టించుకోరా అధికారులు..?

వద్దిరాల--దొడియం రహదారి దయనీయ స్థితి..

రహదారి పొడవునా సిమెంట్ కంకర.. జారిపడుతున్న ద్విచక్ర వాహనదారులు

గాలి ఫ్యాన్ పనుల వాహనాల వల్ల రహదారి దెబ్బతింది

రాత్రి వేళల్లో ప్రమాదకరంగా మారిన వద్దిరాల---దొడియం మార్గం

**మార్చి 14 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం:** మైలవరం మండలంలోని వద్దిరాల నుండి దొడియం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం దారుణ స్థితిలో ఉంది. గాలి ఫ్యాన్ల (విండ్మిల్) పనులకు సంబంధించిన భారీ వాహనాలు ఈ



మార్గంలో తరచుగా తిరగడం వల్ల రహదారి పూర్తిగా దెబ్బతింది. అలాగే సిమెంట్ కంకరను ముందుగానే మెషిన్లో కలిపి తీసుకెళ్లే వాహనాల నుంచి కంకర రహదారి పొడవునా పడిపోవడం వల్ల దారి అంతా కంకరతో నిండిపోయింది.దీంతో ద్విచక్ర వాహనదారులు ఈ మార్గంలో ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో రహదారి పరిస్థితి స్పష్టంగా కనిపించక వాహనదారులు జారిపడి కింద పడుతూ గాయాలు పొందుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. స్థానిక ప్రజలు కూడా ఈ మార్గంలో ప్రయాణించేందుకు భయపడుతున్న పరిస్థితి నెలకొంది.ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు సమాచారం ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి రహదారి మీద పడిన సిమెంట్ కంకరను తొలగించి, రహదారిని మరమ్మతులు చేసి వాహనదారులకు సురక్షితంగా మార్గం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## కర్లపాలెంలో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల మార్చి 14 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కర్లపాలెం మండల కేంద్రంలో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదర సోదరీమణులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేశారు. ముందుగా వారికి స్వయంగా ఇఫ్తార్ విందును వడ్డించి అనంతరం వారితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం మరియు సహనానికి ప్రతీక అని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవించడం సమాజానికి ఎంతో అవసరమని, ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.కర్లపాలెం మండలానికి చెందిన ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి తమతో ఆత్మీయంగా కలిసిపోతున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు సేవాభావాన్ని అభినందించారు. ప్రజలతో కలిసి సాధారణ వ్యక్తిలా పాల్గొనడం ఆయనకు ఉన్న మంచి మనసుకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేగేశన ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, మండల ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు అకాల మరణం

వైద్య విద్యార్థుల కొరకు జిఎస్ఎల్ మెడికల్ కళాశాలకు పార్థివ దేహం దానం

ప్రెస్ క్లబ్ రూపకర్త మరణంతో శోకసముద్రంలో ది.గోకవరంప్రెస్ క్లబ్



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 14::**గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతుపండు అకాల మరణం పొందారు. కుటుంబ సభ్యులతో పాటు, గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులు శోక సముద్రంలో మునిగారు. శుక్రవారం రాత్రి ఆయన గుండెపోటుతో కన్నుమూశారు.పదిమందికి ఉపయోగపడాలనే తపన,సామాజిక స్పృహ కలిగిన పండు తాను మరణించినా తన ఆలోచనలను సజీవంగా ఉండేటట్టు చారిత్రకమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తన మరణానంతరం వైద్య విద్యార్థుల పరిశోధన కోసం జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్ కి అప్పగించాలని గతంలో కోరారు. ఆయన చివరి కోరిక మేరకు పండు భౌతిక కాయాన్ని రాజానగరం జిఎస్ఎల్ మెడికల్ కళాశాలకు కుటుంబ సభ్యులు, ప్రెస్ క్లబ్ వారు తరలించారు. తన ఆశయాన్ని పలువురు ప్రశంసించారు. 20 సంవత్సరాల సుదీర్ఘంగా పత్రికా రంగంలో సేవలు అందించిన పండు గోకవరంలో ప్రెస్ క్లబ్ స్థాపనకు ఎనలేని కృషి చేశారు. కొంతమంది సభ్యులను కలుపుకొని ప్రెస్ క్లబ్ రూపకల్పనతో పాటు, తన ఆలోచనలను ప్రగతి పదంలో నడిపించారు. ఆయన అకాల మరణంతో పండు కుటుంబ సభ్యులకే కాకుండా, గోకవరం ప్రెస్ క్లబ్ పెద్ద దిక్కును కోల్పోవడం జరిగింది. పండు పార్థివ దేహాన్ని చూసేందుకు వందలాదిగా ఆయన స్వగృహానికి జనం వచ్చారు. జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు, గోకవరం సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు దాసరి తమ్మన దొర, మాజీ జెడ్పిటిసి వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుల్లా ఏడుకొండలు తదితరులు ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. పండు అకాలమరణం ప్రెస్ క్లబ్ కు తీరని లోటని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కర్రి శివ రామకృష్ణ భావోద్వేగానికి గురయ్యారు.

## గోకవరం లో ఘనంగా జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోకవరం మండలం లో ఉన్న ఆశా వర్కర్లకు బియ్యం బస్తాల పంపిణీ

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 14::**జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గోకవరం గ్రామం లో గోకవరం మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు స్వీట్స్ పంచి, కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గోకవరం మండలం లోని ఉన్న అంగన్వాడీ కార్యకర్తలకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం బస్తాలను అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల హెడ్‌క్వార్టర్స్‌లో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అలాగే పారిశుధ్య కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు మరియు వికలాంగులకు, ఆశా కార్యకర్తలు లకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం బస్తాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ బాణాసంచా పేల్చి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 13వ జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు







- పార్టీ బలోపేతమే ధ్యేయంగా కృషి చేయాలి
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ప్రతీ ఒక్కరి లక్ష్యం కావాలి
- జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చేంద్రమోహన్

**పొందూరు,ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం బురిడి కంచరాం గ్రామంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ నిర్వహించి అనంతరం చీరలు ,దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సుడా చైర్మెన్ కొరికాన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు గొంతుకగా పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆవిర్భవించిన పార్టీ జనసేన పార్టీ అని తెలిపారు. జవాబుదారీ తనం ,సామాజిక సేవే లక్ష్యంగా జనసేన పార్టీ అడుగులు వేస్తుందన్నారు. ప్రజా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ సమస్యల పరిష్కారానికి తక్షణమే కృషి చేసి వ్యక్తిత్వం ఉన్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని తెలిపారు. ఆయన అధికారం చేపట్టాక పంచాయతీ రాజ్ వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా గెలుపే ప్రతీ ఒక్క కార్యకర్త లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ అధినేత ఆదేశానుసారం గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేయాలన్నారు. అనంతరం వేడుకల్లో భాగంగా నేషనల్ స్థాయి కరాటే పోటీలో మొదటి బహుమతి సాధించిన ఎచ్చెర్ల చిన్నారిని ప్రోత్సహిస్తూ సుడా చైర్మెన్ రూ. 20 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈయనతో పాటు జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు చిన్నారికి రూ. 3 వేల అందజేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మెన్ మాట్లాడుతూ మహిళలకు కరాటే వంటి విద్య రావడం ఆపద సమయంలో ఒక రక్షణ కవచం లా ఉంటుందని తెలిపారు. చిన్నారి కరాటే లో మొదటి స్తానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరాటే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ ,పాతపట్నం నియోజకవర్గ ఇంచార్జి కొరికాన భవానీ , జిల్లా ఉపాధ్యక్షులు పాత్రుని పాపారావు , జిల్లా సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు,భూపతి అర్జును కుమార్ , శ్రీకాకుళం నియోజకవర్గ ఇంచార్జి కోరాడ సర్వేశ్వర రావు , నరసన్న పేట నియోజకవర్గ నేత ,ప్రముఖ న్యాయవాది లుకలాపు రంజిత్ కుమార్ ,జిల్లా యూత్ అధ్యక్షులు కొవగాపు గౌతం ,జనసేన పార్టీ వీర మహిళలు గార అనురాధ ,బొడ్డు మోహన్ లక్ష్మీ , లత ,రామలక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు .

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,